

12 లో

ఫిర్యాదు ఇచ్చారో... సమాచారం వెల్లినట్టే


మనం ఉత్తరాంధ్ర

శుక్రవారం | 5 | జనవరి | 2018 | పేజీలు :12

సిక్కోలులో చంద్రకాంతులు

- సీఎం చంద్రబాబు అభిమతం
- ప్రతి ఇంటికి పెద్ద కొడుకునౌతా
- జిల్లాకు వరాల జల్లు
- ఇచ్ఛాపురం అభివృద్ధికి పెద్దపీట
- నదుల అనుసంధానంతో జిల్లా సస్యశ్యామలం
- మూడు పంటలు వేయిస్తా
- అర్హతలుంటే రెండు పింఛన్లు
- ఇచ్ఛాపురం జన్మభూమి సభ విజయవంతం
- చంద్రబాబును ఆకట్టుకున్న మహిళలు
- రూ 40 కోట్లతో అభివృద్ధికి శ్రీకారం
- జన్మభూమి మాఊరులో సీఎం చంద్రబాబు

6 లో..



అర్హులందరికి సంక్షేమ పథకాలు

- రాష్ట్రంలో పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు
- అమరావతి, పోలవరం, అంతర్జాతీయ విమానాశ్రయం లక్ష్యం
- 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మూడు రాష్ట్రాల్లో ఒకటి
- పండగ వాతావరణంలో జన్మభూమి మావూరు కార్యక్రమాలు
- అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధికార్యక్రమాలు
- త్వరలో జగదాంబ నుండి పాతపోస్టాఫీసు రహదారి విస్తరణ
- రూ.40 కోట్లతో ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి చర్యలు
- రాష్ట్ర మంత్రి గంటా శ్రీనివాసరావు



మహిళా కాంగ్రెస్ కనుమరుగు?

- పేడాడను మార్చాలని కాంగ్రెస్‌మహిళనేతలు వినతి
- ఒక్క సమస్యపై స్పందించని మహిళాకాంగ్రెస్ అధ్యక్షరాలు



విశాఖపట్నం,మనంన్యూస్ : కాంగ్రెస్ పార్టీలో మహిళా విభాగంనగర అధ్యక్షరాలుగా వున్న పేడాడ రమణకుమారి తీరుతో మహిళా కార్యకర్తలు విసిగి పోతున్నారు. పార్టీ అధికారంలో వున్నప్పుడు కూడ ఆమె మహిళా విభాగాన్ని పటిష్టంచేయడానికి ఎటువంటి ప్రయ త్నంచే యకుండా స్వంత వ్యాపారాల్ని చక్కదిద్దు కున్నారు.అయితే ప్రతి పక్షంలో వున్న కాంగ్రెస్ పార్టీకి వెన్నుముకగా వున్న మహిళావిభాగాం కనమరుగుకా వడానికి ఆమె వ్యవహారశైలై ..మిగతా 2వ పేజీలో

మహిళా కాంగ్రెస్ కనుమరుగు?

మొదటి పేజీ తరువాయి : కారణమని తెలుస్తోంది. మహిళలకు సంబందించి అనేక సమస్యలతోపాటు, ఉద్యమాలు కూడ జరుగుతున్నాయి. ఎందులోనే ఆమె పాల్గోనలేదు సరికదా... కార్యకర్తలతో మాట్లాడే పరిస్థితికూడ వుండదని పలువురు వాపోతున్నారు. మద్యంపై మహిళలు పెద్దఎత్తునఉద్యమిస్తే కనీసం వారికి మద్దతు కూడ తెలపని ఆమెను మహిళాకాంగ్రెస్‌లో ఎందుకు వుంచారో అర్థంకావడంలేదని పలువురు కార్యకర్తలు వ్యాఖ్యానిస్తున్నారు. మూడేన్నరేళ్లలో ఒక్క ఆందోళన కార్యక్రమం చేపట్టని ఆమె వలన పార్టీకి ఎటువంటి ప్రయోజనం వుండదని కార్యకర్తలు అంటున్నారు. రోజురోజుకు మహిళలపై దాడులు పెరిగిపోవడంతో అనేక సమస్యల్ని ఎదుర్కొంటున్నారు. వాటిపై పోరాడాల్సిన మహిళనేత తమకు పట్టనట్లు వ్యవహరిస్తే ఆపదవిలో ఆమె ఎందుకువుండాలని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. 72 వార్డుల్లో మహిళాకాంగ్రెస్‌కు క్రియాశీలక కార్యకర్తలు వున్నారు. వారికిఉత్సాహ పరిచి మహిళాకాంగ్రెస్‌ను లోపేతం చేసే నేతను నియమించాలని కార్యకర్తలు కోరుతున్నారు.

అప్పన్న సన్నిధిలో ప్రముఖులు

సింహాచలం, మనం న్యూస్: పవిత్ర పుణ్యక్షేత్రమై వరాహ లక్ష్మీనసింహ స్వామివారిని జాయింట్ సెక్రటరీ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బిపిన్ బిహారి ఐ.ఏ.ఎస్, హైకోర్టు జడ్జి విజయలక్ష్మి తెలంగాణ స్టేట్ ఫైనాన్స్ ప్రిన్సిపల్ సెక్రటరి కె .రామకృష్ణ, స్వామి వారిని దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు సాదర స్వాగతం పలికి అంతరాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం కప్పస్థంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. బేడా మండపంలో వేదపండితుల ఆశీర్వచనంతో ఆలయ అధికారులు సాంప్రదాయ ప్రకారం స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు.

అప్పన్న కొండకు కాలినడకన

సింహాచలం, మనం న్యూస్: సబ్బవరం మండలం బంగారమ్మపాలెం గ్రామస్థులు ధనుర్మాసాన్ని పురస్కరించుకొని సింహాచలం సన్నిదికి పాదయాత్ర నిర్వహించారు. ప్రతియేటా ధనుర్మాసంలో పాదయాత్ర నిర్వహిస్తున్న నెపధ్యంలో సుమారు 200 మంది భక్తులు దారిపొడుగున హరినామస్మరణలు, భజనలు చేసుకుంటు మెట్ల మార్గం గుండా స్వామివారి సన్నిదికి చేరుకొని స్వామిని దర్శించుకున్నారు.పాదయాత్రలో సర్పంచ్ దాడి.అప్పారావు మరియ యమ్.పి.టి.సి దొడ్డి సూర్యప్రకాశ్, గ్రామస్థులు పాల్గొన్నారు.

రాజా అవతారంలో అప్పన్న

సింహాచలం మనం: ధనుర్మాసం ఉత్సవాలలో భాగంగా అంతర్భాగమైన రాపత్తు ఉత్సవం గురువారం సింహాచలం శ్రీవరహాలక్ష్మీన్రుసింహస్వామివారి భక్తులకు రాజా అవతారంలో దర్శనమిచ్చాడు. ఉత్సవంలో భాగంగా వేకువ జామున స్వామివారిని సుప్రభాత సేవతో మేల్కొలిపి సేవాకాలం, దూపసేవ, బాలభోగం, రాజభోగ నివేదనలు, మధ్యహ్నం పవళింపు సేవలు యధావిదిగా నిర్వహించారు. అనంతరం సాయంత్రం 5 గం॥లకు స్వామివారి ఉత్సవమూర్తి ఆలయ అలంకారి కరి సీతారామాచార్యులు అలంకరించారు. ముత్యాల పల్లకిలో రాజా అవతారంలో స్వామివారిని మరొక పల్లకిలో విశిష్టాద్వైత మత ప్రచారకులైన ఆళ్వార్లను ఉంచారు. ఆస్థాన విద్యాంసులు మంగళ వాయిద్యాల మోతలు, వేదపారాయణాలు. భక్తుల హరినామ స్మరణల నడుమ సింహగిరి మాడవీధుల్లో స్వామివారి తిరువీధి వైభంగా నిర్వహించారు. తిరువీధి మార్గం పొడవునా పలువురు భక్తులు స్వాఇవారిని దర్శించుకున్నారు.

జన్మభూమి మాఊరుపై సింహాచలం గురుకుల పాఠశాల బారీ ర్యాలీ

సింహాచలం మనం: ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి మాఊరు కార్యక్రమంలో భాగంగా 04012018న మధ్యాహ్నం 3 గం॥లకు 72వ వార్డులో సింహాచలం పాతఅడవివరంలో గల మహాత్మ జ్యోతిబా పూలే గురుకుల పాఠశాల బాలురు బారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలకు చెందిన వందలాది విద్యార్థులు, ఉపాధ్యాయులు ర్యాలీలో 'స్వచ్ఛభారత్' వంటి సామాజిక అంశాలపై స్లోగన్లు, ప్లెకార్డులు ప్రదర్శిస్తూ పాఠశాల నుండి అడవివరం జంక్షన్ వరకు ర్యాలిగా వచ్చి అడవివరంలో మానవహారం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గురుకుల వెనుక బడిన తరగతుల కార్యదర్శి ఎ.కృష్ణమోహన్ సూచన మేరకు పాఠశాల ప్రిన్సిపాల్ కెబిబి రావు తెలియజేసారు.



ప్రజలను మోసం చేయడానికే బాబు వస్తున్నారు

-వైఎస్సార్ సీపీ నేతలు ఎద్దేవా



విజయనగరం, మనం న్యూస్: గత జన్మభూమిలో ప్రజలకిచ్చిన హామీలను నేరవేర్చకుండా మరలా శుక్రవారం బొబ్బిలిలో నిర్వహించే జన్మభూమిలో పాల్గొని ప్రజలను మరోసారి మోసం చేయడానికి సీఎం చంద్రబాబు నాయుడు జిల్లాకు వస్తున్నారని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ఎద్దేవా చేశారు. గురువారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేఖర్ల సమావేశంలో వైకాపా జిల్లా సమన్వయకర్త మజ్జి శ్రీనివాస్‌రావు మాట్లాడుతూ గత నాలుగు విడతల జన్మభూమి కార్యక్రమాల్లో జిల్లా ప్రజలకిచ్చిన హామీలను నేరవేర్చని సీఎం మరోసారి ప్రజలను మోసం చేయడానికి ఐదో విడత జన్మభూమికి బొబ్బిలి వస్తున్నారని విమర్శించారు. నాలుగేళ్ల పాలనలో జిల్లా అభివృద్ధికి చేసిన అభివృద్ధి ఎమిటో బొబ్బిలి వేదిక పై నుంచి సీఎం ప్రజలకు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. తేదేపా ప్రజా ప్రతినిధులు తమ సీఎం ద్వారా చెప్పించాలని కోరారు. గతంలో గుర్ల జన్మభూమిలో పాల్గొన్న చంద్రబాబు నాయుడు ఆ ప్రాంతానికి ముప్పై పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తానని, జూనియర్ కాలేజీను డిగ్రీ కాలేజీగా అప్ గ్రేడ్ చేస్తామని హామీలు ప్రకటించారని అవి నేటికీ అమలు జరగని విషయాన్ని చిన్న శ్రీను గుర్తు చేశారు. అసెంబ్లీ సాక్షిగా జిల్లాకు ప్రకటించిన ప్రభుత్వ వైద్య కళాశాల, గిరిజన విశ్వ విద్యాలయాలు ఇంతవరకూ ఏర్పాటు కాలేదన్నారు. విభజన చట్టంలో పేర్కొన్న భోగాపురం విమానాశ్రయం శంకుస్థాపన కూడా ఎప్పుడు చేస్తారో తెలియదని ఆయన తెలిపారు. పేదలకు అవసరమైన ఆరోగ్యశ్రీని సైతం నీరుగార్చారని, ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు సరైన సౌకర్యాలు కల్పించలేదని ఆయన దుయ్యబట్టారు. రాష్ట్రంలో ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం ప్రజల నుంచి వ్యక్తమౌతున్న నిరసనలతో ప్రభుత్వ వైఫల్యం తేటతెల్లమైందన్నారు. బలిజిపేట మండలం నారాయణపురం గ్రామానికి చెందిన రైతు రుణమాఫీ గురించి ప్రశ్నిస్తే అధికారులు తెల్లమొహం వేసారని గత జన్మభూమిలో ప్రజలు ఇచ్చిన వినతుల పరిష్కారం కానందున ప్రజలు అధికారులను ఎక్కడికక్కడ నిలదీస్తున్నారని ఆయన పేర్కొన్నారు. దివంగత నేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి, నాటి మంత్రి బొత్స సత్యనారాయణ తోటపల్లి ప్రాజెక్టు పనులు 90 శాతం పూర్తి చేశారని పది శాతం పనులు నిలిచిపోయాయని తాము నాడు ప్రారంభించడానికి వెనక్కి తగ్గితే ప్రజలను మోసం చేయడానికి చేయని పనులను తాము చేశామని గొప్పలు చెప్పుకోవడానికి హడావిడిగా ప్రాజెక్టును ప్రారంభించేశారని ఎద్దేవా చేశారు. తోటపల్లి ద్వారా బొబ్బిలి ప్రాంతంలోని 12 వేల ఎకరాలకు పైగా సాగునీరు అందించాలని అందు కోసం భూసేకరణ చేయాలని ప్రభుత్వం జీవో విడుదల చేయగా ఆ ప్రాంత మంత్రి ఇప్పటికీ ఏడాది అవుతున్నా ఒక ఎకరా కూడా భూసేకరణ చేయలేదన్నారు. బొబ్బిలి నియోజవర్గంకు 2200 గృహాలు కేటాయిస్తే ఇంతవరకు మంత్రి సుజయ్ కృష్ణ రంగారావు దానికి సంబంధించి లబ్ధిదారుల జాబితా అధికారులకు అందించకపోవడాన్ని అభివృద్ధి అనాలా అని చిన్నశ్రీను ఎగతాళి చేశారు. ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమిలో పెన్షన్లు ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం మాట మార్చి ఉగాదికి వాయిదా వేయడం ఆశ్చర్యాన్ని కలిగిస్తుందన్నారు. గత నాలుగేళ్లగా పెన్షన్లు సంక్రమంగా చెల్లించక ఆ డబ్బు ఇతర పనులను సీఎం వాడుకోవడం పేదల పట్ల ఆయనకు గల ప్రేమకు అద్దం పడుతుందని ఎద్దేవా చేశారు. ఈ సమావేశంలో డీసీసీబీ వైఎస్ ఛైర్మన్ చనుమల్లు వెంకటరమణ, డైరక్టర్ అంబళ్ల శ్రీరాముల నాయుడు, జిల్లా పార్టీ నాయకులు పిళ్లా విజయ్ కుమార్, బొబ్బిలి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ డాక్టర్ పోల అజయ్, యువజన నాయకులు అవనాపు విక్రమ్, మాజీ ఎఎంసీ ఛైర్మన్ గుడివాడ రాజేశ్వరరావు, మున్సిపల్ కౌన్సిలర్ గాడు అప్పారావు, పతివాడ సత్యనారాయణ, అల్లు సత్యాజీలు పాల్గొన్నారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు



విశాఖపట్నం, మనం న్యూస్ : రాష్ట్రంలోని అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేయనున్నట్లు రాష్ట్రమానవవనరులు, విద్యాశాఖామాత్యులు గంటాశ్రీనివాసరావు పేర్కొన్నారు. విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జన్మభూమి మావూరు 5వ విడత కార్యక్రమానికి ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కట్టుబట్టలతో, 17 వేల కోట్లరూపాయల లోటుతో రాష్ట్ర విభజన జరిగిందని, ఆంధ్రప్రదేశ్ చాలా నష్టపోయినట్లు వెల్లడించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పార్టీలకతీతంగా అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందజేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని నిర్మిస్తున్న అమరావతి, పోలవరం, అంతర్జాతీయ విమానాశ్రయంలను పూర్తి చేయడం లక్ష్యంగా అభివర్ణించారు. 2022 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మూడు రాష్ట్రాలలో ఆంధ్రప్రదేశ్ (నవ్యాంధ్ర) ఒకటిగా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 5వ విడత జన్మభూమి కార్యక్రమాలు పండగ వాతావరణంలో నిర్వహించడం పట్ల అభినందనలు తెలియజేశారు. అర్హులందరికీ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేరవేయడం లక్ష్యంగా అభివర్ణించారు. నగర అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని జగదాంబ కూడలి నుండి పాత పోస్టాఫీసు వరకు రహదారి విస్తరణ చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం, విశాఖపట్నం పోర్ట్ ట్రస్ట్ సంయుక్తంగా రూ.40 కోట్లతో ఫిషింగ్ హార్బర్‌ను ఆధునీకరించడానికి డి.పి.ఆర్ రూపొందిస్తున్నట్లు వివరించారు. రైతుబజార్‌ను రూ.7 కోట్లతో ఆధునికంగా నిర్మించనున్నట్లు వెల్లడించారు.కార్యక్రమానికి విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ అధ్యక్షతవహించారు. నియోజకవర్గ అభివృద్ధి, సమస్యలపై ప్రసంగించారు. జన్మభూమి ప్రత్యేకఅధికారి యం.యం.నాయక్, ప్రభుత్వ విప్ డొక్కా మాణిక్య వరప్రసాద్, జీవియంసి కమిషనర్ హరినారాయణన్, నియోజకవర్గ ప్రత్యేక అధికారి డి.శ్రీనివాసన్ జన్మభూమి మావూరు కమిటీ సభ్యులు జీవియంసి అధికారులు తదితరులు పాల్గొన్నారు. తొలుత రాష్ట్ర మానవవనరుల శాఖమాత్యులు గంటా శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలనం గావించారు. అనంతరం ముఖ్యమంత్రి జన్మభూమి సందేశాన్ని టెలీ కాస్ట్ చేశారు. తదుపరి శాసనసభ్యులు వాసుపల్లి గణేష్‌కుమార్ జన్మభూమి ప్రతిజ్ఞ చేయించారు.

జనావాసాల మధ్య ఇటుక బట్టీలు



మెరకముడిదాం, మనం న్యూస్: మండలంలోని గర్భాం ఎల్లమ్మ కాలనీలో జనావాసాల మధ్య నిర్వహిస్తున్న ఇటుక బట్టీల వల్ల కాలుష్యంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని కాలనీ వాసులంతా అధికారులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన పల్లేడ రామారావు, మాచర్ల మల్లిఖార్జున రావు, తాడ్డి పైడిరాజు, దువ్వాడ వీరయ్య తదితరులు గురువారం బుధరాయ వలస ఎస్సై పి నారాయణరావుకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు ప్రతులను మండల తహాసిల్ధార్ ఎంవి రమణమూర్తి, గర్భాం వైద్యాధికారిణి సంధ్యారాణి తదితరులకు పంపించారు. గత కొంత కాలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పక్కన ఈ ఇటుక బట్టీలు నిర్వహిస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఇటుక బట్టీల వల్ల వస్తున్న పొగ కాలుష్యం వల్ల పాఠశాల విద్యార్ధులతో పాటు కాలనీ వాసులంతా తీవ్ర అస్వస్థతకు గురవుతున్నామని వారు వాపోయారు. ఇటుక బట్టీల నిర్వహణను నిలుపదల చేయాలని పలుమార్లు కోరినా నిర్వాహకులు తమను మరింత ఇబ్బందులు కలుగ చేసే విధంగా వ్యవహారిస్తున్నారని వారంతా వాపోయారు. ప్రజల ఆరోగ్యానికి హాని కలిగించే ఇటుక బట్టీలను జనావాసాల మధ్య నుంచి తొలగించాలి వారంతా కోరారు.

37వ వార్డులో మెప్మా శిక్షణాకేంద్రం




కంచరపాలెం,మనంన్యూస్: జివిఎంసి పరిధి 37వ వార్డులో నిరుద్యోగయువతకు ఉపయోగపడే విధంగా ఉచితకంప్యూటర్ శిక్షణకేంద్రాన్ని పట్టణపేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) పెద్దకొత్తూరులో ఏర్పాటుచేసింది. దీనిని వార్డు టిడిపిఅధ్యక్షులు గంకలఅప్పారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,వార్డులో ఎంతోమంది యువత ఉపాధికోసం చూస్తున్నారని వారికి ఉచితంగా కంప్యూటర్ కోర్సుల్లోశిక్షణ ఇస్తే ప్రయోజనకారిగా వుంటుందనే ఉద్దేశంతో ఈకేంద్రాన్ని జివిఎంసి ఏర్పాటుచేసిందని అన్నారు.దీనిని నిరుద్యోగులు సద్వినియోగంచేసుకోవాలన్నారు. విశాఖను ఐటిహబ్‌గా తీర్చిదిద్దాలనే సంకల్పంతోఐటిశాఖమంత్రి నారాలోకేష్ వున్నారని, కంప్యూటర్‌కోర్సుల్లో శిక్షణ పొందినవారికి ఉపాధిఅవకాశాలు త్వరితగతిన లభిస్తాయన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి జిల్లాకార్యదర్శి అవలనారాయణ, జన్నభూమికమిటీ సభ్యులు, స్థానికయువతీయువకులు పాల్గోన్నారు.

దుర్గ గుడిలో క్షుద్ర పూజలు అవాస్తవం

–ఉత్తరాంధ్ర సాధు సంపత్ అధ్యక్షుడు సమతానంద

నెల్లిమర్ల, మనం న్యూస్: విజయవాడ దుర్గ గుడిలో క్షుద్ర పూజలు జరిగాయన్నది అవాస్తమని ఉత్తరాంధ్ర సాధు సంపత్ అధ్యక్షుడు, నెల్లిమర్ల దుర్గ దేవి ఆలయ పీఠాధిపతి సమాతానంద స్వామి అన్నారు. గురువారం నెల్లిమర్లలో ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ అసలు పవిత్ర క్షేత్రాలలో తాంత్రిక పూజలు జరిపిందేకు ఎటువంటి అవకాశాలు లేవన్నారు. బ్రహ్మాయంలా తంత్రం, రుద్రయమలం, మేరు తంత్రం మొదలగు శాస్త్రాల ఆధారంగా రుధ్ర భూమి, పాడుబడ్డ ఇళ్లు, రహస్య ప్రదేశాలలో చేసే తాంత్రిక పూజలు మాత్రమే ఫలిస్తాయన్నారు. అలాంటిది అఖిలాండ కోటి బ్రహ్మాండ నాయికైన విజయవాడ కనకదుర్గమ్మ వారి ఆలయంలో క్షుద్ర పూజలు జరిగిందనడాన్ని తాము ఖండిస్తున్నామన్నారు. అసలు విగ్రహా ప్రతిష్ట చేసేటప్పుడు క్షుద్ర దుష్ట శక్తులను దూరం చేసేందుకు విగ్రహం కింద శ్రీయంత్రాలను ఉంచుతారన్న విషయాన్ని ప్రతీ ఒక్కరూ గుర్తించాలని స్వామిజీ స్పష్టం చేశారు. ఆది శంకరాచార్యుల వారు ప్రతిష్టించిన శ్రీచక్రం గర్బ గుడిలోపల అమ్మవారి విగ్రహం కిందనుండగా తంత్రాకి శక్తులు కలిగిన వారు ఆలయంలోకి ప్రవేశించలేరన్న విషయాన్ని కూడా ప్రజలు గుర్తించాలన్నారు. ఈ దుష్ప్రచారంలో దుర్గ గుడి ఆలయ ప్రధానార్చకుడు పార్ధసారధి, ఈవో సూర్యకుమారీల తప్పులేదన్నారు. ఈ విషయమై భక్తులు ఎటువంటి అందోళన చెందవద్దని సూచించారు. ఎప్పటిలాగే అమ్మవారిని భక్తి శ్రద్దలతో దర్శించుకొని ఆమె అనుగ్రహాన్ని పొందాలని స్వామిజీ కోరారు. ఈ సమావేశంలో శ్రవణ్ చైతన్య చిన్న స్వామి పాల్గొన్నారు.



పోలీస్ సహాయంలేనిదే బాబు ప్రజల్లో తిరగలేరు

బాబు పర్యటనలతో ముందస్తు అరెస్టులు అన్యాయం

వైకాపా శ్రీకాకుళం పార్లమెంటరీ అధ్యక్షులు తమ్మినేని

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) చంద్రబాబునాయుడు పోలీస్ సమాయంలేనిదే బయట తిరగలేని పరిస్థితి అని దానికి కారణం ప్రజలకిచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాలయాపనచేస్తున్నాయని దీంతో ప్రజలు తిరగబడతారనే భయంతోనే పోలీస్ పాహారలేనిదే ప్రజల్లోకి రాలేకపోతున్నారని వైకాపా శ్రీకాకుళం పార్లమెంటరీ నియోజకవర్గ అధ్యక్షులు తమ్మినేని సీతారాం అన్నారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 5వవిడత జన్మభూమి



సమావేశంలో మాట్లాడుతున్న అధ్యక్షులు తమ్మినేని

మాఊరు కార్యక్రమానికి ఇచ్చాపురం బాబు వసు ్తన్నాడని భారీ స్థాయిలో పోలీస్ బలగాలని మోహరించి సభాస్థలి ప్రాంతంలో ఎమర్జెన్సీ తలపించే విధంగా ఉందన్నారు. గత జిల్లా పర్యటనలో బాబువచ్చి ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ముఖ్యంగా మత్స్యకారులను ఎస్టీలో చేరుస్తానని హామీ ఇచ్చారని అయితే ఆ హామీని నెరవేర్చకపోవడంతో నేడు మత్స్యకారుల రోడ్డెక్కి నిరాహారదీక్షలుచేస్తున్నారన్నారు. భావనపాడు పోర్టు నిర్మాణంతో జిల్లా ప్రజల తలరాతను మారుస్తానన్నారని , శ్రీకాకుళం పట్టణాన్ని స్మార్ట్ సిటీ తయారుచేస్తానని, జిల్లాలో ఎయిర్‌ఫోర్టును తయారుచేస్తానని, ఉద్దానం కిడ్నీ సమస్యకు శాశ్విత పరిష్కారం చూపిస్తానని హామీలిచ్చిన బాబు ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా .నేడు జిల్లాకు ఏవిధంగా వస్తున్నారని ఆయన ప్రశ్నించారు. బాబు పర్యటనతో వైకాపా నాయకులను హౌస్ అరెస్టులు, ముందస్తు అరెస్టులు చేయడం అన్యాయమన్నారు. గత నాలుగు విడతల్లో జరిగిన జన్మభూమిల్లో వచ్చిన అర్జీలకు సరైన పరిష్కారం చూపలేదని మరెందుకు ఈ జన్మభూమి కార్యక్రమాలని ఆయన దుయ్యిపట్టారు. రాష్ట్రంలో తెలుగు తమ్ముళ్లు బరితెగించి అవినీతికి పాల్పడుతున్నారని దీనిపై బాబు ప్రజలకు సమాధానం చెప్పాల్సిఉందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ మహిళా నాయకురాలు టి. కామేశ్వరి, వైసీపీ నాయకులు ఎన్ని ధనుంజయ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ కుస్తీ పోటీలకు నెల్లిమర్ల విద్యార్ధులు



నెల్లిమర్ల, మనం న్యూస్: న్యూడిల్లీలో ఈ నెల నాలుగు నుంచి ఎనిమిదో తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి అండర్ 19 స్కూల్ గేమ్స్ కుస్తీ చాంఫియన్ షిఫ్ పోటీలకు నెల్లిమర్ల ప్రభుత్వ జూనియర్ కాలేజీకు చెందిన విద్యార్ధులు ఎంపికైనట్టు కాలేజీ పీడీ బొమ్మాన రామారావు తెలిపారు. ఈ సందర్భంగా విలేఖర్లతో వివరాలు వెల్లడించారు. కాలేజీకు చెందిన ఎస్ గోవింద, ఎం సతీష్, సిహెచ్ సుధీర్‌లతో పాటు శ్రీచక్ర జూనియర్ కాలేజీకు చెందిన ఎం చంద్రమౌళి, ఆర్ శివాజీ, జి కిషోర్, బాలికల విభాగంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీనుంచి ఎస్ జాన్సీ ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. వీరు గత నవంబర్‌లో చిత్తూరులో జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 19 కుస్తీ పోటీల్లో ప్రధమ స్థానంలో నిలవడంతో జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైనట్టు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా క్రీడాకారులకు బయల్దేరి వెళ్తుండగా జిల్లా వృత్తి విద్యాశాఖాధికారి టి గోవిందరావు, కాలేజీ ప్రిన్సిపాల్ డి వెంకటరావు, ప్రిన్సిపాల్ హరికృష్ణ కోచ్ పతివాడ లక్ష్మణరావు, కుస్తీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కంటుభుక్త శ్రీనివాస్‌రావు తదితరులు క్రీడాకారులను అభినందించారు.

దినఫలం (జనవరి 5)

మేషం (అశ్విని, భరణి, కృత్తిక 1)

ఉద్యోగంలో మీకు ప్రాధాన్యం పెరుగుతుంది. వేతనాలు పెరిగే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలకు సంబంధించి గ్రీన్‌సిగ్నల్ లభిస్తుంది. సంతానం నుంచి శుభవార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. ఆరోగ్యం మీద శ్రద్ధ పెట్టాలి.

వృషభం (కత్తిక 2, 3, 4, రోహిణి, మృగశిర 1, 2)

వ్యాపారంలో ఉన్నవారికి అనుకూలంగా ఉంది. ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలి. పైఅధికారుల నుంచి మాట పడే అవకాశం ఉంది. ఆదాయానికి లోటు ఉండదు. ఖర్చులు పెరుగుతాయి. ప్రేమ వ్యవహారాల్లో ఇబ్బందులు ఎదురవుతాయి.

మిధునం (మృగశిర 3, 4, ఆర్ద్ర, పునర్వసు 1. 2. 3)

పైఅధికారులు మీ మీద నమ్మకంతో మీకు కొన్ని ముఖ్యమెన పనులు అప్పగించే అవకాశం ఉంది. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు. ప్రేమ వ్యవహారాలు ఫలిస్తాయి. పెళ్లి సంబంధాలు కుదిరే అవకాశం ఉంది. ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతాయి.

కర్కాటకం (పునర్వసు 4, పుష్యమి, ఆశ్లేష)

ఉద్యోగంలో మార్పులు చేర్పులకు అవకాశం ఉంది. ఆరోగ్యం జాగ్రత్త. ఆదాయానికి లోటు ఉండదు. మీ సహాయం పొందిన బంధువులు ముఖం చాటేస్తారు. తల్లి ఆరోగ్యం ఆందోళన కలిగిస్తుంది. ప్రేమ వ్యవహారాలకు ఇంకా సమయం ఉంది.

సింహం (మఖ, పుబ్బ, ఉత్తర 1, 2, 3)

స్థాన చలనానికి, ప్రయాణాలకు అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలకు మాత్రం ఇది సమయం కాదు. ఆదాయం బాగానే ఉంటుంది కానీ ఖర్చులు అదుపు తప్పుతాయి. పని ఒత్తిడి బాగా పెరుగుతుంది.

కన్య (ఉత్తర 4, హస్త, చిత్త 1, 2)

ఆదాయానికి, ఆరోగ్యానికి లోటు ఉండదు. కోర్టు కేసులు ఒక కొలిక్కి వస్తాయి. ఉద్యోగంలో పని భారం పెరుగుతుంది. ఎవరితోనూ వాదోపవాదాలకు దిగకండి. ప్రేమలకు అడ్డంకులు తొలగిపోతాయి. పెళ్లి సంబంధం కుదిరే అవకాశం ఉంది.

తుల (చిత్త 3, 4, స్వాతి, విశాఖ 1, 2, 3)

సహచరులు, సన్నిహితుల నుంచి సహకారం లభిస్తుంది. ఉద్యోగంలో కాస్తంత ఒత్తిడి తగ్గుతుంది. ప్రమోషన్ మీద బదిలీ అయ్యే అవకాశం ఉంది. పెళ్లి సంబంధాలు కుదరవచ్చు. ప్రేమ వ్యవహారాలు ఫలించవచ్చు. ఆదాయం బాగానే ఉంటుంది.

వృశ్చికం (విశాఖ 4, అనూరాధ, జ్యేష్ఠ)

ఆదాయం బాగానే ఉంటుంది కానీ, బంధువుల రాకపోకలతో ఖర్చులు పెరుగుతాయి. విహార యాత్రకు ప్లాన్ వేస్తారు. ఆరోగ్యం పట్ల తగినంత శ్రద్ధ అవసరం. ప్రేమ వ్యవహారాల్లో తొందరపాటు తగదు. సంతానం నుంచి శుభ వార్తలు వింటారు.

ధనస్సు (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1)

ఆదాయానికేమీ లోటుండదు కానీ, ఖర్చులు మీద పడతాయి. ఉద్యోగం మారే సూచనలున్నాయి. బంధువులతో వాగ్వాదాలు తలెత్తుతాయి. ప్రమోషన్ రావడానికి అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగవచ్చు. ప్రేమలకు దూరంగా ఉండండి.

మకరం (ఉత్తరాషాఢ 2, 3, 4, శ్రవణం, ధనిష్ట 1, 2)

ఆర్థికంగా బాగానే ఉంటుంది. ప్రమోషన్ మీద బదిలీకి అవకాశం ఉంది. బంధువుల తాకిడి ఎక్కువగా ఉంటుంది. ప్రేమ వ్యవహారాలు బెడిసికొట్టవచ్చు. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. తిప్పట ఎక్కువవుతుంది. పని భారం పెరుగుతుంది.

కుంభం (ధనిష్ఠ 3, 4, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3)

అడపా దడపా ప్రయాణాలు చేయాల్సి వస్తుంది. ఆదాయం పెరుగుతుంది. ఖర్చులు తగ్గించుకోవడానికి ప్రయత్నిస్తారు. ఆర్థిక సమస్యల నుంచి బయటపడతారు. ప్రమోషన్ వచ్చే అవకాశం ఉంది. పెళ్లి బాజాలు మోగుతాయి. ప్రేమలు ఫలిస్తాయి.

మీనం (పూర్వాభాద్ర 4, ఉత్తరాభాద్ర, రేవతి)

ప్రేమలక, పెళ్లి సంబంధాలకు సమయం అనుకూలంగా ఉంది. ఆదాయం తగ్గే అవకాశ ం ఉంది. పై అధికారుల ప్రశంసలు పొందుతారు. ఆరోగ్యం జాగ్రత్త. పిల్లలు చదువుల్లో పురోగతి సాధిస్తారు. దూర ప్రయాణాలు సంభవం. వ్యాపారులకు బాగుంది.

సమస్యల పరిష్కారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యం

మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత

ఆమదాలవలస,మనంప్రతినిధి:సమస్యలపరిష్కారంతోనే పట్టణాభివృద్ధి సాధ్యపడుతుందని,దీనికి ప్రతీఒక్కరూ సంపూర్ణసహకారం అందించి అభివృద్ధిపథంలోకి దూసుకెళ్లాలని ఆమదాలవలస మున్సిపల్ చైర్‌పర్సన్ తమ్మినేని గీత అన్నారు.గురువారం ప్రభుత్వం జన్మభూమిమాఊరు కార్యక్రమం19,23వవార్డులలో పాతఆమదాలవలస,వెంకయ్య పేట లలో ఘనంగా ప్రారంభించారు.ఈ సంధర్భంగా సంధర్భంగా పాల్గోన్న చైర్‌పర్సన్ మాట్లాడుతూ వ్యక్తి వికాసమే సమగ్రరాష్ట్ర వికాసం సంపూర్ణ దేశ వికాసమని,దీనికోసం మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబవికాసానికి 15 సూత్రాలను ప్రవేశపెట్టారని వివరించారు.జన్మభూమి కార్యక్రమం ద్వారా కుటుంబవికాసానికి అంకితమవుతూ మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సంధర్భంగా పలువురుకి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేసారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు బి.చినబాబు, బి.ఏకాశమ్మ,పట్టణ జన్మభూమి కమిటీ సభ్యులు తమ్మినేని విద్యాసాగర్,టిడిపి శ్రేణులు తదితరులు పాల్గోన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ తమ్మినేని.గీత

అంగన్‌వాడీ కేంద్రం ప్రారంభం

మెరకముడిదాం, మనం న్యూస్: మండలంలోని గర్భాం కుమ్మర వీధిలో గల ప్రాధమిక పాఠశాల ఆవరణలో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ కేంద్రం భవనాన్ని మండల అధ్యక్షుడు తాడ్డి సన్యాసినాయుడు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా ప్రభుత్వహయాంలో మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలకు శాశ్వత భవనాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ప్రతీ ఒక్కరూ తమ పిల్లలను అంగన్‌వాడీ కేంద్రాలకు పంపి పౌష్టికాహారం లోపం నుంచి వారిని కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్ధార్ ఎంవి రమణమూర్తి, ఈవోపీఆర్‌డీ గోపాల కృష్ణ, అంగన్‌వాడీ సూపర్ వైజర్ కృష్ణవేణి, గర్భాం సర్పంచ్ తాడ్డి సావిత్రమ్మ, టాస్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు తాడ్డి శ్రీధర్ పాల్గొన్నారు.

విద్యార్ధులకు స్కాలర్‌షిఫ్‌లు పంపిణీ...జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుచున్న 314 మంది విద్యార్ధులకు స్కాలర్ షిఫ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సావిత్రమ్మ మాట్లాడుతూ డ్వాక్రా రుణమాఫీ, రైతు రుణమాఫీ, ఉపకార వేతనాలు, రేషన్ కార్డులు, ఫించన్ మంజూరు వంటి అందించిన ఘనత తెలుగు దేశం ప్రభుత్వానికే దక్కుతుందన్నారు.

గర్బిణీలకు సీమంతం....జన్మభూమి కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రం ఆద్వర్యంలో గురువారం గర్భాంలో 20 మందికి గర్భిణీలకు సామూహిక సీమంతాలను ఐసీడీఎస్ అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గర్బిణీలకు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందచేశారు. గ్రామ సర్పంచ్ తాడ్డి సావిత్రమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్ వైజర్ కృష్ణవేణి, కార్యకర్తలు, ఆశాకార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

నెల్లిమర్ల, మనం న్యూస్: ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎంఎల్‌ఏ పతివాడ నారాయణ స్వామి నాయుడు అన్నారు. నెల్లిమర్ల నగర పంచాయితీ పరిదిలోని కొండపేటలో గురువారం జన్మభూమి కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. జన్మభూమి కార్యక్రమాన్ని అంతా సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. నెల్లిమరల జ్యూట్‌మిల్లు యాజమాన్యం కార్మికులకు గ్యాడ్యూటీ, ఫీఎఫ్ చెల్లించకుండా ఇబ్బందులు పెడుతుందని టీడీపీ నాయకులు నడిపేన నారాయణ రావు ఎంఎల్ఏకు ఫిర్యాదు చేశారు. యాజమాన్యంతో మాట్లాడి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ప్రజల సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామని కమీషనర్ టి జయ రాం అన్నారు. ఫించన్లు, రేషన్ కార్డులు కోసం అర్హులు ధరఖాస్తులు అందించారు. కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు సువ్వాడ రవిశేఖర్ ,మండల నాయకులు గేదెల రాజారావు, బయిరెడ్డి నాగేశ్వరరావు, లెంక అప్పలనాయుడు, బయిరెడ్డి లీలావతి, ఆల్తి శ్రీను, సీఓ రాము తదితరులు పాల్గొన్నారు.



కుటుంబవికాసంతోనే సమాజాభివృద్ధి

ఎమ్‌పిపి ప్రతినిధి తమ్మినేని చంద్రశేఖర్

ఆమదాలవలస,మనంప్రతినిధి:కుటుంబవికాసంతోనే సమాజాభివృద్ధి జరుగుతుందని ఆమదాలవలసఎమ్‌పిపి ప్రతినిధి తమ్మినేనిచంద్రశేఖర్ అన్నారు.గురువారం ప్రభుత్వం జన్మభూమిమాఊరు కార్యక్రమంలలో బాగంగా చిట్టివలస,కొల్లివలస,నెల్లిపర్తి,వెదుళ్లవలస పంచాయితీలలో నిర్వహించారు.ఈ సంధర్భంగా పాల్గోన్న ఆయన మాట్లాడుతూ కుటుంబవికాసమే సమగ్రరాష్ట్ర వికాసం సంపూర్ణదేశవికాసం అని తద్వారా రాష్ట్రం,దేశంలోని అన్నిప్రాంతాలలో అన్నిరంగాలు అభివృద్ధితోవిరగబూస్తాయని,ఆర్ధికవృద్ధితో ప్రతీ కుటుంబంలో ఆనందం వెల్లివిరియాలని మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కుటుంబవికాసానికి 15 సూత్రాలను ప్రవేశపెట్టారని వివరించా రు.జన్మభూమి కార్యక్రమం ద్వారా కుటుంబవికాసానికి అంకితమవుతూ మనందరం కలిసి కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ సంధర్భంగా పలువురుకి చంద్రన్న సంక్రాంతి కానుకలు అందచేసారు.ఈ కార్యక్రమంలో తహశీల్‌దార్ కె.బాబ్జీరావు,ఎమ్ పిడివో అబీబ్,మండల ప్రత్యేక అదికారి పంచాది రాధ, బోర్డు సభ్యులు కోట .గోవిందరావు లతోపాటు వివిద శాఖల అదికారులు పాల్గోన్నారు.

మరుగుదొడ్లు త్వరగతిన నిర్మాణం చేసుకోవాలి

కొయ్యూరు, మనం న్యూస్: ప్రజలందరూ తప్పనిసరిగా జాగతులు అవుతూ త్వరగతిన మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవాలని మండల ఎంపిడీవో ఇమ్మాన్యూయేల్ అన్నారు ఆయన గురువారం మండలంలోని పెద మాకవరం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ సందర్భంగా మండల ఎంపీపి గొలుసింగి సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతోనే అభివద్ధి సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి మార్కెట్ యార్డ్ చైర్మన్ దుచ్చరి చిట్టిబాబు మాట్లాడుతూ జన్మభూమి సభలూ ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారులకు చెప్పుకోవచ్చున్నారు ఈ కార్యక్రమంలో నాయకులు లోతా భీమరాజు మరియ అధికారులు ప్రజలు పాల్గొన్నారు.

మరుగుదొడ్లు పై అవగాహన ర్యాలీ



కొయ్యూరు, మనం న్యూస్: ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరుగుదొడ్లు నిర్మాణం చేసుకోవాలని చెబుతూ వాటి యెక్క ఆవశ్యకత ను ప్రయోజనాలను వివరిస్తూ కష్ణదేవిపేట జూనియర్ కళాశాల విధ్యార్ధులు అవగాహన ర్యాలీ నిర్వహించారు కళాశాల ప్రిన్సిపాల్ రమేష్ ఆధ్వర్యంలో కష్ణదేవిపేట గ్రామంలో ఈ ర్యాలీ నిర్వహించారు దీనిలో మొదట మరియు రెండవ సంవత్సరం విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మృతుడి బంధువులు దాడిలో ఆసుపత్రి తలుపులు ధ్వంసం


ధ్వంసమైన గేటు దృశ్యం

అనకాపల్లిటౌన్, మనం న్యూస్: కశింకోట మండలం చెరకాం గ్రామానికి చెందిన పంచాద అక్కునాయుడు(35) అనే యువకుడు కూలి పనులలో భాగంగా అచ్యుతాపురం ప్రాంతంలో విద్యుత్ పనులు చేయడానికి బుధవారం వెళ్లి మృతిచెందాడు. అక్కునాయుడును అనకాపల్లి ఆసుపత్రికి తరలించారు. స్థానికులు కథనం ప్రకారం విషయం తెలుసుకున్న మృతుడి బంధువులు అనకాపల్లి ఆసుపత్రికి చేరుకున్నారు. ఃవ చావుకు లైన్‌మేన్ కారణమని ఆరోపిస్తు ఆయనపై ఆసుపత్రి ఆవరణలో దాడికి పాల్పడ్డారు. లైన్‌మెన్ వారి నుండి తప్పించుకోనుటకు సమీపంలో ఉన్న కట్టులు కట్టే గదిలోకి వెళ్లి తలుపులు వేసుకున్నాడు అసుపత్రి సెక్యూరిటి సిబ్బంది ఎంత వారించిన వారు వినకుండా తలుపుల కున్న అద్దాలను పగులగొట్టారు. వెంటనే పోలీసులు వచ్చి అందరిని బయటకు పంపించారు. జరిగిన సంఘటనపై పోలీసులకు పిర్యాదు చేసినట్టు ఆసుపత్రి అధికారులు తెలిపారు.

ఘనంగా బుజ్జి జన్మదిన వేడుకలు

నర్సీపట్నం, మనం న్యూస్: నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా ఇన్‌ఛార్జి, తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు ముమ్మారెడ్డి వెంకటేశ్వర్లు (బుజ్జి) జన్మదినం సందర్భంగా నర్సీపట్నం ఏరియా ఆస్పత్రిలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుధాశారద చేతుల మీదుగా పాలు, పండ్లు, రొట్టెలు అందజేశారు. ఈ సందర్భంగా బుజ్జి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తన పుట్టినరోజు సందర్భంగా ఇటువంటి సేవ కార్యక్రమాలు చేయడం ద్వారా ఎంతో సంతృప్తినిస్తుందన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు, వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, చందు, శ్రీను,రవి తదితరులు పాల్గొన్నారు.

నేటినుండి చీమలవలసలో జాతీయ సేవాశిబిరం

ఆమదాలవలస,మనం ప్రతినిధి: ఆమదాలవలస టిఎస్ఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులచే చీమలవలస గ్రామంలో జాతీయ సేవా పథకం(ఎన్ఎస్ఎస్) కార్యక్రమాలును నిర్వహిస్తూన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్‌మరియు ఎన్ఎస్ ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ ఆఫీసర్ మెట్ట చక్రధరరావు తెలిపారు.విలేకర్లుతో మాట్లాడుతూ టిఎస్ఆర్ డిగ్రీకళాశాల విద్యార్థులచే ఎన్ఎస్ఎస్ సేవాపథకంలో భాగంగా జనవరి5 నుండి 11 వరకు చీమలవలస గ్రామంలో పలు సేవాకార్యక్రమాలలో భాగంగా ప్రతీరోజు శ్రమదానం,స్వచ్ఛభారత్,బావులు,చెరువులలో క్లోరినేషన్‌చేయుట,నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దుట,బడిమానిన పిల్లలనుబడిలో చేర్పించుట మరియు సాంస్కతిక కార్యక్రమాలు నిర్వహిస్తూన్నట్లు తెలిపారు.ప్రిన్సిపాల్ తో పాటు ఎన్ఎస్ఎస్ పివో జి.హరినాదరావు ,కళాశాల అధ్యాపకులు పి.విజయ్‌కృష్ణ ఉన్నారు.

ముందస్తు చర్యగా బెంతు ఒరియా నాయకుల అరెస్ట్



(కవిటి.మనం.ప్రతినిధి.): శ్రీకాకుళంజిల్లా కవిటి మండల ంలోని బెంతు ఒరియాలు గత సంవత్సరం జరిగిన జన్మభూమి కార్యక్రమాల్లో తమ నిరసనలు వ్యక్తం చేశారు.ఈ సారి శుక్రవారం ఇచ్చాపురంలో జరిగే జన్మభూమి, మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా.చంద్రబాబునాయుడు గారు రానున్న నేపథ్యంలో ముందస్తు చర్యగా బెంతు ఒరియా నాయకులు రజనీకుమార్ దొళాయి,శ్యాం పురియాలను కవిటి పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. బెంతు ఒరియా నాయకులు అరెస్ట్ కు వైకాపా నేతలు సానుభూతి.బెంతు ఒరియా నాయకులు అరెస్ట్ కు సానుభూతి వైకాపా జిల్లా నాయకుడు పూడి.నేతాజీ,బెందాళం.జయప్రకాష్,బబ్లు, బతకల.బాస్కరరావు తదితరులు సంఘీబావం తెలిపారు.

అక్రమ నిర్మాణాలపై పోరాడుదాం

వైకాపా ప్రాంతీయ సమన్వయ కర్త ధర్మాన ప్రసాదరావు



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) తెలుగుదేశం హయాంలో అవినీతికి అంక్షలు, నిబంధనలు, వర్తించవన్న రీతిలో నగరంలో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, దీనిపై ప్రధాన ప్రతిపక్ష పార్టీగా ప్రజల తరపున పోరాటం చేసేందుకు నాయకులంతా సిద్ధం కావాలని వైకాపా ప్రాంతీయ , సమన్వయ కర్త ధర్మాన ప్రసాదరావు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక వైకాపా కార్యాలయంలో నగర వర్కింగ్ ప్రెసిడెంట్ అంధవరపు సూరిబాబు ఆధ్వర్యంలో వైకాపా క్రియాశీలక నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ధర్మాన మాట్లాడుతూ తెలుగుదేశం నాయకుల అవినీతిపై ముక్తకం ఠంతో పోరాడాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. నగరంలోని అరసవల్లి రోడ్‌లో ఉన్న టూరిజం స్థలంలో బడ్జెట్ హెల్ పక్కన ఉన్న స్థలంలో అక్రమంగా అనుమతులు లేకుండా నిర్మిస్తున్న కళ్యాణ మండపాన్ని అడ్డుకునేందుకు శుక్ర వారం ఉదయం 10 గంటలకు పార్టీ కార్యాలయం నుంచి భారీ ర్యాలీతో పాదయాత్ర చేస్తూ బడ్జెట్ హెల్ వద్దకు చేరుకోవాలని ధర్మాన పిలుపునిచ్చారు. నగరంలోని 50 వార్డుల నుంచి కార్యకర్తలు ఈ ర్యాలీలో పాల్గొనాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో వైకాపా నాయకులు మాజీమున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.వి.పద్మావతి, సాధు వైకుంఠరావు, కె.ఎల్.ప్రసాద్, మండవల్లి రవి, మెంటాడ స్వరూప్, ఆర్.ఆర్.మూర్తి, బైరి మురళి అప్పలాచారి, టి. కామేశ్వరి, కోణార్కు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

23న దేశవ్యాప్త స్కీమ్ వర్కర్ల సమ్మె విజయవంతం చేయండి


పోస్టరను ఆవిష్కరిస్తున్న దృశ్యం

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) స్కీమ్ వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 23వతేదీన నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె శ్రీనివాస్ , డి. గోవిందరావులు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిఐటియూ .కార్యాలయంలో స్కీమ్ వర్కర్ల సమ్మె పోస్టర్‌ను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భ:గా వారు మాట్లాడుతూ కేంద్రంలో బిజేపి, రాష్ట్రంలో టీడీపీ కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్నాయని విమర్శించారు. వివిధ స్కీమ్‌లలో పనిచేస్తున్న అంగన్వాడీ , ఆశా మధ్యాహ్న భోజనం,వెలుగు, సెర్ప్ , ఉపాధిహామీ , జాతీయ ఆరోగ్యమిషన్ , సర్వశిక్షా అభియాన్ , సాక్షర భారతి, జాతీయ ఆరోగ్యమిషన్, సర్వశిక్షాభియాన్ సాక్షరభారతి, జాతీయ బాల కార్మిక ప్రాజెక్ట్, ఏపిపాల్స్ తదితర ప్రభుత్వ పథకాలను ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందన్నారు. సమాన పనికి సమానవేతనం పీఎఫ్, ఇఎస్ఐ, గ్రాడ్యుటీలను కార్మికులకు అమలు చేయాలన్నారు. అందులో భాగంగానే ఈనెల 23న సమ్మె చేపట్టి అన్ని మండలాల్లో ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై ప్రదర్శనలు చేయాలని వారు పిలుపునిచ్చారు. అలాగే ఈనెల 20,21 తేదీలలో స్కీమ్ వర్కర్స్ జీపు జాతర నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ముందుగా జనవరి 12న స్కీమ్ వర్కర్ల జిల్లా సదస్సు నిర్వహించి సమ్మెకు చేపట్టాల్సిన చర్యలపై నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో సిఐటియు నాయకులు హిమప్రభ, నాగమణి, మహాలక్ష్మీ, ఆదిలక్ష్మి, ఆదినారాయణమూర్తి, షణ్ముఖరావు తదితరులు ఉన్నారు.

బహిరంగ మలవిసర్జనను వ్యతిరేకిద్దాం

ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రాం అధికారిణి కె. కరుణ


బహిరంగ మలవిసర్జనపై అవగాహన ర్యాలీ



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) బహిరంగ మలవిసర్జనను ప్రతి ఒక్కరూ వ్యతిరేకించాలని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం అధికారిణి కె. కరుణ సూచించారు. గురువారం ప్రభుత్వ మహిళా కళాశాలల్లోని విద్యార్థినులతో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక సేవా శిబిరాన్ని ఏర్పాటుచేసారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒప్పంగి హైస్కూల్ ప్రాంగణంలో పరిసర ప్రాంతాలను మహిళా కళాశాలకు ఎన్ఎస్ఎస్‌కి చెందిన విద్యార్థినులు స్వచ్ఛభారత్ నిర్వహించారు. అనంతరం స్థానికులకు ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతిఫెడరిక్ స్థానికులకు ఎన్.ఎస్ఎస్ లక్షణాలు ఉద్దేశాలతోపాటు స్వచ్ఛభారత్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు జ్యోతిలక్ష్మీ, రమణ, విద్యార్థినులు పాల్గొన్నారు.

మానసిక వికలాంగ పిల్లలకు ప్రభుత్వ మహిళా కళాశాల విద్యార్థినుల చేయూత





(మనం ప్రతినిధి శ్రీకాకుళం) ప్రభుత్వ మహిళా కళాశాలలో 20132016 బిఎ తరగతి విద్యార్థినులు లూయిస్‌బ్రెయిలీ జన్మదినోత్సవం సందర్భంగా గురువారం శరణ్య మనోవికాస కేంద్రంలో ఉన్న మానసిక పిల్లలకు భోజనం పెట్టి బ్రెస్‌లు, టవల్సు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. శ్రీరాములు , ఎం,ఆర్.జ్యోతిఫెడరిక్ లు చేతులు మీదుగా పంపిణీచేసారు. పూర్వ విద్యార్థులు తీసుకున్న నిర్ణయాన్ని ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు మదీనా, విజయకుమారి, శ్రీదేవి, కవితాగ్లోరి, కిరణి, సాయి మాధురి, పద్మావతి, హైమావతి, గిరిజ, ఎం.శాతి, సిహెచ్. కృష్ణారావు, కె.వి.ఎస్.ప్రసాద్, పి. శంకరనారాయణ తదితరులు పాల్గొన్నారు.

రేపటి నుంచి జాతీయ యువజన వారోత్సవాలు

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) స్వామివివేకానంద జయంత్యుత్సవాలను పురస్కరించుకుని ఈనెల 6నుంచి 12వరకు జిల్లాలో జాతీయ యువజన వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉత్సవ కమిటీ చైర్మన్ వి. కొండబాబు తెలిపారు. శ్రీకాకుళం నగరంలోని ఓ హెల్‌లో ఆ కమిటీ సమావేశం నిర్వహించారు. కమిటీ కో చైర్మన్ ఎం. చంద్రమౌళీశ్వరరావు సభ్యులు డాక్టర్ కె. అమ్మన్నాయుడు ఎన్. మోహనరావు, పి. తిరుపతిరావు,ఎస్. మోహన్, బి. మల్లేశ్వరరావు ఆచార్య డి. విష్ణుమూర్తి జి.వి.సంయుక్త, టి. నీరజ తదితరులు పాల్గొన్నారు.

కశింకోట అభివృద్ధికి కంకణం



కశింకోట, మనం న్యూస్ : కశింకోట మండల అభివృద్ధి కంకణం కట్టుకున్నానని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. మండలంలోని సుందరయ్యపేట, అచ్చెర్ల గ్రామాలలో జరిగిన జన్మభూమి సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. గతంలో ఎన్నడూలేని విధంగా కశింకోట మండలానికి అత్యధికంగా నిధులు మంజూరు చేయించడాని అన్నారు. అన్ని గ్రామాలలో అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. అలాగే సంక్షేమ పథకాల విషయంలో కూడా ఈ మండలానికి ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని అన్నారు. సుందరయ్యపేట గ్రామంలో 33 లక్షలు ఖర్చు చేసి రోడ్లు వేయించడం జరిగిందని అన్నారు. రెండు అంగన్వాడీ కేంద్రాలకు 15 లక్షలు మంజూరు చేయించడం జరిగిందని అన్నారు. స్మశానవాటికకు 10 లక్షలు మంజూరు చేశామన్నారు. అలాగే గ్రామానికి సంబంధించి ఎన్నో అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆడపిల్లల చదువుకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. ఆడపిల్లల విద్య కోసం ప్రభుత్వం కూడా ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని పాఠశాలల అభివృద్ధికి 49 కోట్ల రూపాయలు మంజూరు అయ్యాయని అన్నారు. 750 కోట్ల రూపాయలు వడ్డీలేని రుణాలను ప్రభుత్వం మంజూరు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ దర్శనాల్లు, తహశీల్దార్ జ్ఞానవేణి, ఎంపీడీవో బీవీ సత్యనారాయణ, ఎంపీపీ పందర్ర లక్ష్మి, జెడ్పీటీసీ మలసాల ధనమ్మ, దేశం నాయకులు వేగి గోపి, ఆడారి నరసింగ రావు, సర్పంచ్ బి.శ్రీనివాస్, సిదిరెడ్డి శ్రీను, కాంగ్రెస్ సతీష్, వేగి వెంకటరావు, మలసాల రమణరావు తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజలకు గొప్ప వేదిక జన్మభూమి

అనకాపల్లి, మనం న్యూస్ : పేద ప్రజలకు గొప్ప వేదిక జన్మభూమి కార్యక్రమమని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గురువారం భీమునిగుమ్మంలో 8, 9, 11, 12, 13 వార్డులతో జన్మభూమి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ముంగిటకు అధికారులు వచ్చి అర్జీలు తీసుకుని సమస్య పరిష్కరించే గొప్ప కార్యక్రమం దేశంలో ఎక్కడా లేదని ఈ ఘనత తెలుగుదేశం ప్రభుత్వందేనని అన్నారు. నిరుపేదలకు అందుగా ఉన్న ఎన్టీఆర్ వైద్యాలయాన్ని 250 పడకలుగా అభివృద్ధిచేసిన ఘనత కూడా బాబుదేనని అన్నారు. పేదలకు ఖరీదు చేసే కార్పోరేట్ వైద్యాన్ని అందిస్తున్న ఘనత కూడా ప్రభుత్వందేనని అన్నారు. సీఎం సహాయ నిధి నుంచి నియోజకవర్గంలోని 26 మంది మూగ, చెవిటి వారికి ఆపరేషన్ నిమిత్తం ఒక్కొక్కరికి 4 లక్షల రూపాయల చొప్పున అందించడం జరిగిందని అన్నారు. అలాగే గత ఎంపీల వలె కాకుండా ప్రస్తుత ఎంపీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు అనకాపల్లి రైల్వేస్టేషన్‌ను మోడల్ స్టేషన్‌గా తీర్చిదిద్దారని అన్నారు. ముఖ్యమంత్రి జీవీఎంసీకి 195 కోట్లు కేటాయించారని ఇందులో అనకాపల్లికి 25 కోట్లు మంజూరు అయ్యాయని అన్నారు. ఈ నిధులతో ప్రతి ఇంటికి తాగునీరు సదుపాయం కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ సేక్ సుభానీ, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి బుద్ధ నాగజగదీష్, దేశం పార్టీ నాయకులు కొణతాల వెంకటరావు, మళ్ల సురేంద్ర, భీశెట్టి హేమ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను ప్రారంభించిన ఎంఎల్ఏ

పాచిపెంట, మనం న్యూస్: మండలంలోని రాయిగుడ్డివలస పంచాయితీ సరాయి వలస వద్ద గురువారం నూతనం నిర్మించిన ఏకలవ్య పాఠశాలను ఎంఎల్ఏ పీడిక రాజన్నదొర గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎంఎల్సీ గుమ్మడి సంధ్యారాణి, మాజీ ఎంఎల్ఏ ఆర్పీ భంజ్‌దేవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజన్నదొర మాట్లాడుతూ 2012-13 నాటి గిరిజన సంక్షేమ శాఖా మంత్రి వైరిచర్ల కిషోర్ చంద్రదేవ్ కృషి ఫలితంగా సాలూరు నియోజక వర్గంలో వైఎస్ వలన మక్కువ మండలం, కోటిపెంట, పాచిపెంట మండలాల్లో మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎంఎల్సీ, సంధ్యారాణి మాట్లాడుతూ గిరిజన బాలికలు ఏకాగ్రత, పట్టుదలతో పాఠశాలలో విద్యనభ్యసించాలని కోరారు. ఈ సందర్భంగా మూడు తరగతి గదులను ఎంఎల్సీ, ఎంఎల్ఏ, మాజీ ఎంఎల్‌లు సంధ్యారాణి, రాజన్నదొర, ఆర్పీ భంజ్‌దేవ్‌లు ప్రారంభించారు.

సిక్కోలులో చంద్రకాంతులు

(మనంన్యూస్ బ్యూరో / మనం ప్రతినిధి, శ్రీకాకుళం) సిక్కోలు జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు అభివృద్ధి, సంక్షేమం దిశగా వెలుగు రేఖలు పూయిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. జిల్లా పర్యటనలో భాగంగా గురువారం ఇచ్ఛాపురంలో నిర్వహించిన ఐదవ విడతజన్మభూమి కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడారు. అశేష జనవాహిని హాజరైన జన్మభూమి మాఊరు సభలో సుమారు రెండున్నర గంటలపాటు చంద్రబాబు ప్రసంగం సాగింది. జిల్లాకు చంద్రకాంతులు పంచేలా వరాల జల్లు కురిపించారు. ఇచ్ఛాపురం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రూ 40 కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలుచకేపడతానని జన్మభూమి సాక్షిగా ప్రకటించారు. బాబు ప్రసంగానికి మహిళలు ఆధ్యంతం జైజైలు పలికారు. ప్రతి ఇంటికి పెద్దకొడుకునవుతానని పేదల కళ్లలో వెలుగు నింపడమే తన లక్ష్యమని బాబు ప్రసంగించారు. ప్రజల సహకారంతో బావితరాల భవిష్యత్తుకు బంగారు బాట వేస్తానని హామీ ఇచ్చారు. ం 180 కిలోమీటర్ల సుదీర తీర ప్రాంత అభివృద్ధికి చర్యలు చేపడతానన్నారు. జిల్లా వాసులు ఎంతో తెలివైన వారని సిక్కోలు ప్రజలు వేరే ప్రాంతాలకు వెళ్లి పనులు చేసే రోజులుపోవాలని ఇతర జిల్లాలనుంచి శ్రీకాకుళం జిల్లాకు పునులు కోసం వచ్చే పరిస్థితులురావాలని ఆ దిశగా అభివృద్ధి చెందిస్తానన్నారు. పేదరికంలేని సమాజం కోసం ప్రజలు నాతో కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. 2018 సంవత్సరం నుంచి శ్రీకాకుళం జిల్లా అభివృద్ధి పరుగులు పెట్టిస్తానని బాబు మాట్లాడారు. ఉద్దానంలో కిడ్నీ వ్యాదుల సమస్యపై ఇప్పటికే చర్యలుచేపట్టామని ఈ ప్రాంతంలో కిడ్నీ బాధితులకు రూ 2500 పెన్షన్‌లు ఇవ్వడం జరుగుతుందని డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటుచేసామని ఏడు ఆర్‌ఓ ప్లాంట్లు ఏర్పాటుచేస్తున్నామని వివరించారు. అదే విధంగా మందుల కోసం రూ 10 కోట్లు ఇస్తామని ప్రకటించారు. ఇచ్ఛాపురంలో బ్రిడ్జీ ఏర్పాటుతోపాటు కోకోనట్ పార్కు , మత్స్యకారులకు ఉపాధి కల్పించే దిశగా చర్యలు, కోల్డ్ స్టోరేజ్ నిర్మాణం, విలైనంత తొందరలో పరిష్కరిస్తానన్నారు. ఇప్పటికే రూ 8.50 కోట్లతో తాగునీరు, రూ 7కోట్లతో పలు ప్రాజెక్టుల ఏర్పాట్లకు చర్యలు చేపడతున్నామని ప్రకటించారు. ఆడపడుచుల ఆదరణ ఉత్సాహం తనని మరింత ఉత్సాహంగా పనిచేసేందుకు దోహదపడుతుందని చంద్రబాబు







పేర్కొన్నారు. ఆర్థిక ఇబ్బందులు కారణంగా కొంత ఇబ్బందులు పడుతున్నప్పట్టికీ అర్హతలు ఉన్న కుటుంబాలకు రెండు పెన్షన్‌లు ఇచ్చే కార్యక్రమం చేపడతామని వంశదార ప్రాజెక్టును మార్చి నాటికి జాతికి అంద ంచడం ద్వారా ఇచ్ఛాపురం వరక నీరందిస్తామని బాబు తెలిపారు. రైతాంగానికి మేలు జరిగే అన్ని చర్యలు చేపడతామని మూడు పంటలు పండించేలా అన్ని విధాలుగా ప్రోత్సహిస్తానన్నారు.

జిల్లాలో స్వచ్ఛబారత్ స్ఫూర్తితో చేపడుతున్న మరుగుదొడ్ల నిర్మాణంలో ఇంకా వెనుకుబాటు తనంలో ఉండటం ఆవేదన కలిగిస్తోందని మార్చినాటికి లక్ష్యాలు పూర్తిచేయాలని చంద్రబాబునాయుడు కోరారు. మార్చిలో పూర్తి చేయకపోతే ఆ గ్రామానికి తాను వస్తానని పూర్తి చేసేంతవరకు కూర్చొని మౌన దీక్ష, ధర్నా నిరాహారదీక్షలు చేపట్టి ప్రజలను చైతన్యవంతంచేస్తానని బాబు పేర్కొన్నారు. ప్రజల్లో చైతన్యవంతంరావాలని, కార్యాచరణ ప్రణాళికతో ముందుకు వెళ్తున్నానన్నారు. ప్రజలకు కష్టంలేని సుపరిపాలన అందించేందుకు దృడసంకల్పంతో ఉన్నానని విభజనతో ఎన్ని సమస్యలు ఎదురైనప్పట్టికీ ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నప్పట్టికీ ప్రజలు మెచ్చేలా సంక్షేమం అభివృద్ధి కార్యక్రమాలను అందిస్తున్నామన్నారు. గ్రామాల్లో గతంలో ఐక్యంగా ఉండేవారని నేడు అది లోపిస్తోందని కలిసిండే మనస్తత్వం రావాలని ఆదిశగా గ్రామాభివృద్ధికి ఆలోచన చేస్తే అనుకున్న లక్ష్యాలు ప్రగతి సాధిస్తామన్నారు. ప్రతి ఇళ్లు పరిశుభ్రంగా ఉండాలని పరిసరాల పరిశుభ్రత ద్వారా ఆరోగ్యవంతమైన సమాజం ఏర్పడుతుందని తెలిపారు. భీమా మిత్రలు అందిస్తున్న సేవలు సాధికార మిత్రలు అందిస్తున్న సేవలపై చంద్రబాబు ప్రసంసించారు మహిళల ఆత్మగౌరవం కాపాడేలా ప్రతి మహిళా స్వచ్ఛందంగా వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకునేలా దీక్షపూనాలని చంద్రబాబు పిలుపునిచ్చారు. గ్రామీణ ప్రాంతాల్లో ఐదు ఎకరాల స్థలంలో కూరగాయాలు పండించేలా త్వరలోనే కార్యాచరణ రూపొందిస్తున్నామని బాబు వివరించారు. పౌష్టికాహారంలోపంలేకుండా తల్లిడబిడ్డలకు బలమైన ఆహారం లభించేలా చర్యలు చేపడుతున్నామన్నారు. అన్ని మతాలకు ఉపయోగపడేలా స్మశాన వాటికల నిర్మాణం, వాటి అభివృద్ధికి చర్యలుచేపడుతున్నామని అవసరమైన చోట అంగన్వాడీ భవనాల నిర్మాణం, పంచాయితీ భవనాల నిర్మాణం పాఠశాలలకు అదనపు తరగతుల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నామన్నారు. పలు జిల్లాలో మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు చెంబు శవయాత్ర చేపడుతున్నారని ఇప్పటికైనా ఆరుబయట మలవిసర్జనకు స్వస్తి పలకాలన్నారు. విద్యార్థిని విద్యార్థులతో స్వచకృత ర్యాలీలు నిర్వహించాలని వారానికి ఒక రోజు ప్రతి నెల చివరి శనివారం మధ్యాహ్నం సమాజం ఆరోగ్యం కోసం అంతా పనిచేయాలని ఆదిశగా అధికార యంత్రాంగం చొరవ చూపాలన్నారు. మరుగుదొడ్ల నిర్వహణ భారం భారమని బావించవద్దని సెప్టిక్లీనర్ వ్యవస్థను సైతం అందుబాటులోకి తెస్తామని ప్రతి కుటుంబం ఆనందంగా ఉండాలని అభివృద్ధికి నాంది పలకాలని లక్ష్యంతోనే పనిచేస్తున్నానని తెలిపారు. ఒక ఫోన్ కాల్‌కు గ్రామానికి సంబంధించిన సమస్యలపై స్పందిస్తానని 1100 నెంబర్‌కు ఫోన్‌చేస్తే మీ పనిచేయించే తాను తీసుకుంటానని తెలిపారు. టెక్నాలజీని వినియోగిస్తూ అభివృద్ధివైపు అడుగులువేస్తున్నామని తెలిపారు. ప్రజల కోసం పిచేస్తున్నాని విధానాల్లో తప్పులు ఉంటే సరిదిద్దుకుంటానని పాలనలో అధికార యంత్రాంగం తప్పుచేస్తే కఠినంగా వ్యవహరించడానికి కూడా వెనుకడుగువేసే ప్రసక్తిలేదని బాబు స్పష్టంచేసారు. వంశదార ప్రాజెక్టులను పూర్తిచేసేందుకు ఆర్ఆర్‌లో సహకరించిన అందరికీ, నిర్వాశితులకు చంద్రబాబు అభినందనలు తెలిపారు. వంశదార పూర్తయితే ఇచ్ఛాపురం వరకు ప్రజలకు సాగునీరు, తాగునీరు కష్టాలు తొలగుతాయన్నారు. వంశదార నాగావళి నదుల అను సంధానాన్ని మార్చినాటికల్లా పూర్తిచేస్తానన్నారు. రూ 4వందల 60 కోట్లతో మహేంద్రతనయ ప్రాజెక్టుక చర్యలు చేపడతానన్నారు. వంశదారకు సంబంధించిన కరకట్టల నిర్మాణానికి చర్యలుచేపడతానన్నారు. తోటపల్లి పూర్తిచేయడంతో శివారు భూములకు సైతం సాగునీరు అ ందించడం జరుగుతుందని బాబు వివరించారు. వంశదార నాగావళి నదులను అనుసంధానం చేస్తామని లిఫ్ట్ ఇరిగేషన్ కోసం ఎంత నిధులైనా ఇస్తానని చంద్రబాబు భావనపాటు పోర్టు వస్తుందని పారిశ్రామిక ప్రగతితో అన్నివర్గాల భవిష్యత్తుకు దోహదపడుతుందన్నారు. త్వరలోనే ట్రిపుల్ ఐటీ తరగతులు జిల్లాలో ప్రారంభించడం జరుగుతుందని స్మార్ట్ జిల్లాగా శ్రీకాకుళంను తీర్చిదిద్దుతానని బాబు స్పష్టంచేసారు. అరసవల్లిలో పర్యాటక అభివృద్ధి కళింగపట్నంలో క్లబ్‌మహేంద్రపేరుతో రిసార్ట్స్ ఏర్పాటుచేయడంతోపాటుమత్స్యకారులకు ప్రయోజనం కలిగించే జట్టీల నిర్మాణంచేపడతామన్నారు. శ్రీకాకుళం ఔటర్ రింగ్ రోడ్డు ఏర్పాటు అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థ ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు రూ 108 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు ర 36 కోట్లతో స్త్రీ నిధి రుణాల చెక్కు, రూ 12.54 కోట్లతో చంద్రన్నబీమా స్కాలర్‌షిప్‌ల చెక్కులు, రూ 24కోట్ల 14 లక్షలతో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లబ్ధిదారులకు ఉపకరణాలు, భూసేకరణ పట్టాలు, చంద్రబాబు పంపిణీచేసారు. అదేవిధంగా రైతు రథాలను అందించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు మహిళలకు శ్రీమంతాలు నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం 1.50 నిమషాలకు హెలికాప్టర్ ద్వారా విశాఖపట్నం నుంచి ఇచ్ఛాపురానికి చంద్రబాబు చేరుకున్నారు. రాజావారి మైధానం వద్ద ఏర్పాటుచేసిన హెలిపాడ్‌కు చేరుకున్న ముఖ్యమంత్రిని మంత్రులు కింజరాపు అచ్చెన్నాయుడు, కిమిడి కళావెంకటరావు, జడ్పీచైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మీ, ఎంపీ కింజరాపు రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే బెందాళం ఆశోక్, జిల్లా కలెక్టర్ కె. ధనంజయరెడ్డి, జెసి కె.వి.ఎన్.చక్రదరబాబు, జిల్లా టీడీపీ అధ్యక్షురాలు గౌతు శిరీష, చౌదరి నారాయణమూర్తి (బాబ్జి) తదితరులు స్వాగతం పలికారు. అనంతరం బాబు జన్మభూమి సభకు రోడ్‌షో ద్వారా తరలివచ్చారు. దారి పొడవునా అన్ని జంక్షన్‌ల్లోనూ భారీ సంఖ్యలో మహిళలు, విద్యార్థులు, చిన్నారులు చంద్రబాబుకు అపూర్వ స్వాగతం పలికారు.

సాగు భూసమస్యలపై ఎంఎల్ఏ నిలదీత

సంక్రాంతి నాటికి పరిష్కారిస్తాం: తహాసిల్దార్

పాచిపెంట, మనం న్యూస్: శతాబ్ద కాలం నుంచి పద్మాపురం రెవిన్యూ గ్రామ రైతులు సాగు చేస్తున్న భూముల సాగుదారు గుర్తింపు పత్రాలు ఇవ్వకుండా అధికారులు మొకాలడడ్డంపై రైతులతో కలిసి ఎంఎల్ఏలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం గ్రామంలో నిర్వహించిన జన్మభూమి గ్రామ సభలో రెవిన్యూ శాఖ అధికారులను ఎంఎల్ఏ రాజన్నదొరతో పాటు రైతులంతా నిలదీశారు.





తరాలుగా వంశపారంపర్యంగా సాగు చేస్తున్న భూములకు ఆండగల్ ధృవీకరణ ఎందుకు ఇవ్వడం లేదని పద్మాపురం సర్పంచ్ పాచిపెంట వీరంనాయుడు, వైకాపా నేతలు డోల బాబ్జి, సలాది అప్పలనాయుడు, తులసీ ప్రసాద్ తదితరులు నిలదీశారు. దీంతో ఎంఎల్ఏ కూడా ఈ సందర్భంగా రైతులతో కలిసి స్వరం కలిపారు. అందుకు స్పందించిన తహసిల్దార్ ఎంవికెస్‌రవి, జన్మభూమి, సంక్రాంతి పండుగ తర్వాత పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం ఎంఎల్ఏ మాట్లాడుతూ ప్రభుత్వ హయాంలో డీఆర్ డిపోలు ద్వారా, చౌక ధరలు దుకాణాలు ద్వారా సుమారు 25 రకాల సరుకులు ప్రభుత్వ రాయితీ ధరకు అందించగా నేడు మూడు నాలుగు రకాలు ప్రాంతాల్లో సర్వర్ పనిచే స్తే సిగ్నల్ ఉండదు, సిగ్నల్ ఉంటే సర్వర్ పని చేయదని ఎంఎల్ఏ తెలిపారు. మూడేళ్ళ అవుతున్నా పెద్ద గెడ్డను ఇప్పటికీ పూర్తి చేయలేదన్నారు. ఫించన్లు, రేషన్ కార్డుల కొరకు లక్షల సంఖ్యలో ధరఖాస్తులు వస్తున్నా వందల సంఖ్యలో మంజూరికి నోచుకోలేదని తెలిపారు. అధికార పార్టీ నేతలు ప్రభుత్వ పథకాలను కొల్లగొడుతున్నారన్నారని విమర్శించారు. ఈ సందర్భంగా ఐసీడీస్ సీడీపీవో డి అనురాధ ఆద్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన , సామూహిక సీమంతాలు నిర్వహించారు. కేసలిలో ఆకుల సింహాచలం, పాచిపెంట వీరంనాయుడు, పెద్దవలసలో సర్పంచ్ దళాయి దమయంతి అధ్యక్షతన గ్రామ సభలు జరిగాయి. ఈ సభల్లో జన్మభూమి ప్రత్యేకాధికారి కె సావిత్రి, మండల ప్రత్యేక అధికారి లక్ష్మినారాయణ, ఎంపీసీ చైర్మన్ పిన్నింటి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల సంక్షేమమే జన్మభూమి లక్ష్యం

ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

(మనం ప్రతినిధి శ్రీకాకుళం) నిరుపేదల సంక్షేమమే జన్మభూమి లక్ష్యమని ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పేర్కొన్నారు. నగరంలోని 13వ డివిజన్ ఇన్‌చార్జ్ కళ్యాణ వెంకటరావు, 14వ డివిజన్ ఇన్‌చార్జ్ నవీన్, 15వ డివిజన్ ఇన్‌చార్జ్ రాష్ట్ర హస్తకళల డైరక్టర్ ఇప్పిలి తిరుమల ఆద్వర్యంలో గురువారం నిర్వహించిన జన్మభూమి మాఊరు కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా





పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుపేదల సమస్యలను అధికారులు నేరుగా వెళ్లి తెలుసుకొని వారి సంక్షేమానికి కృషిచేయడమే లక్ష్యంగా చంద్రబాబునాయుడు టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యానికి పెద్దపీట వేయడం జరుగుతుందని గర్భిణీ స్త్రీలకు మూడవ నెలనుంచి ప్రభుత్వ ఆసుపత్రిలో అనుభవజ్ఞులైన వైద్యులచే అన్ని రకాల పరీక్షలు ఉచితంగా అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రసూతి సాయం సైతం ప్రభుత్వం అందిస్తోందని ఏడు రకాల ఆరోగ్య పరీక్షలు చేయించడం జరుగుతుందని పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఎన్నో రకాల అనారోగ్య సమస్యలనుంచి దూరంగా ఉండవచ్చునని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులపై విశ్వసనీయత పెంచేలా చర్యలు చేపడుతున్నామని పేదల ముంగిటకే ప్రభుత్వ వైద్య అందించి వారిని అన్ని విధాలుగా ఆదుకుంటామని ఆమె భరోసా కల్పించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదల సంక్షేమానికి రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటకీ కృసిచేస్తున్నారని అన్ని వర్గాలకు అర్హతే ప్రాతిపధికగా అవినీతి రహితంగా అభివృద్ధి కార్యక్రమాలు , పెన్షన్‌లు , రేషన్‌కార్డులు అందిస్తున్నామని వివరించారు. చంద్రన్నబీమా పేదల పాలిట వరంగా ఉందని ఆమె తెలిపారు. ముఖ్యమంత్రి వచ్చే నెలనుంచి పెళ్లి కానుక అందిస్తున్నారని పేదలు వివాహ సమయంలో ఆర్థిక సిబ్బందులు తట్టుకొని ఆనందంగా వివాహాలు జరిపించుకునేందుకు ఇది ఎంతగానో దోహదపడు తుందన్నారు. ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందించడమే లక్ష్యంగా మీ అందరి ఆధారాభిమానాలతో గడిచిన మూడున్నర ఏళ్లుగా శాసన సభ్యురాలుగా పనిచేస్తున్నానని అదే స్ఫూర్తితో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు ముఖ్యమంత్రి సహకారంతో తీసుకొని వస్తానని ఈ సందర్భంగా స్పష్టంచేసారు. అనంతరం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా పలువురి మహిళలకు సామూహిక శీమంతాలు నిర్వహించారు. మహిళలు పౌష్టికాహారం తీసుకోవాలని ఆరోగ్యం పరిరక్షించుకోవాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సహించాలని తల్లిబిడ్డ ఆరోగ్యంగా ఉండేలా వైద్యులు సూచనలు పాటించాలని ఆమె స్పష్టంచేసారు.టీడీపీ నగర అధ్యక్షుడు మాదారపు వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ,స్థానిక శాసన సభ్యురాలు గుండ లక్ష్మీదేవి మంత్రులు, ప్రజాప్రతినిధుల సహకారంతో శ్రీకాకుళం నగరపాలక సంస్థ అభివృద్ధికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారని అర్హులైన ప్రతి పేదవారికి సంక్షేమ పథకాలు అందించడంతోపాటు డివిజన్‌లో నెలకొన్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కోట్లాదిరూపాయల నిధులతో ప్రజలు మెచ్చేలా అవినీతి రహిత అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. అర్హులకు పెన్షన్‌లు రేషన్‌కార్డులు అందించడంతోపాటు మహిళల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేషన్ ఇన్‌చార్జ్ కమీషనర్ వెంకటేశ్వరరావు, నగర జన్మభూమి కమిటీ సభ్యులు చిట్టి నాగభూషణరావు, టీడీపీ నాయకులు ఎస్.వి.రమణమాదిగ, కవ్వాడి సుశీల, కరగాన రాము, పెద్ది భరణి కుమార్, పెద్ది కవిత, బస్వా రాజేష్‌రెడ్డి, తోణంగి వెంకన్న యాదవ్, ప్రభుత్వ ఉద్యోగులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటికీ శుద్ధి చేసిన నీటిని సరఫరా



25 కోట్లతో అనకాపల్లి పట్టణానికి పైపులైనులు ద్వారా

అనకాపల్లిటౌన్, మనం న్యూస్: అనకాపల్లి పట్టణానికి 25 కోట్ల రూపాయలు నిధులుతో ఇంటింటికి పైపులైనులు ద్వారా శుద్ధి చేసిన తాగునీటిని అందించనున్నట్లు ఎమ్ఎల్ఏ పీలా గోవింద సత్యన్నారాయణ తెలిపారు. గురువారం ఉదయం భీమునిగుమ్మంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమమును జివిఎమ్‌సి జోనల్ కమిషనర్ ఎస్‌కె సుభాని ఆధ్వర్యంలో నిర్వహించారు. స్థానిక ఎమ్ఎల్ఏ పీలా గొవింద సత్యన్నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 165 కోట్లు నిధులు తాగునీటి కొసం విడుదల చేసిందని, అందులో 25 కోట్లు కేవలం అనకాపల్లి పట్టణానికి యుద్ధప్రాధిపతికిన ఖర్చు చేసి ప్రజలకు మట్టి, బురద నీటి సరఫరా నుండి విముక్తి చేసి శుద్ధి చేసిన తాగునీటిని అందించనున్నామని అయన తెలిపారు. రాష్ట్ర ప్రజలకోసం సిఎమ్ చంద్రబాబు నిరంతరం పరితపిస్తు, అనేక పధకాలు ప్రవేశపెట్టారని ఆయన వివరించారు. 750 వందల కోట్లు డ్వాక్రా సంఘాలకు కేటాయించి వడ్డీ లేని రుణాలు అందించడం ప్రారంభం అయింద న్నారు. పట్టణంలో ఉన్న ఎన్టీఆర్ వైధ్యాలయం గతంలో వంద పడకల ఆసుపత్రిగా ఉండేదని, ఇపుడు 250 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసిన ఘనత చంద్రబాబునాయుడుకే చెందుతుందని అన్నారు. ప్రజల సహకారంతో పట్టణాన్ని స్మార్ట్ సిటీగా అభివృద్ధిని త్వరలో అందరూ చూస్తారని చెప్పారు. ముందుగా జన్మభూమి కమిటీ సభ్యులు మళ్ల సురేంద్ర, బుద్ధ నాగజగదీశ్వరరావు ప్రజలకు అందిస్తున్న వివిధ పధకాలు గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జన్మభూమి ప్రతిజ్ఞ పీలా అందరి చేత చేయించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు డాక్టరు కాంద్రేగుల సత్యవతి, మళ్ల శ్రీరాములు, బొడ్డేడ జోగినాయుడు,, కొణతాల నూకినాయుడు, జివిఎమ్‌సి అధికారులు, సిబ్బంది పాల్గోన్నారు.

గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే



తుమ్మపాల (అనకాపల్లి)మనం న్యూస్ : గ్రామాల అభివృద్ధి తెలుగుదేశం హయాంలోనే జరిగిందని ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంటోని కొండుపాలెం, సీహెచ్ ఎన్ అగ్రహారం గ్రామాలలో జరిగిన జన్మభూమి సభలలో ఆయన పాల్గొని మాట్లాడారు. జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజల ముందుకు పాలనను తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో అధికారుల కార్యాలయాల చుట్టూ ప్రజలు కాళ్లు అరిగేలా తిరిగేవారని అన్నారు. ఇపుడు అధికారులే ప్రజల వద్దకు వస్తున్నారని అన్నారు. ఇంత పానదర్శకమైన పాలన దేశంలో ఎక్కడా లేదని అన్నారు. ప్రతి గ్రామంలోనూ సంక్షేమ పథకాలును పార్టీలకు అతీతంగా అందిస్తున్న ఘనత కూడా దేశం ప్రభుత్వందేనని అన్నారు. జన్మభూమిలో ఇచ్చిన అర్జీ పరిష్కరించబడుతుందని అన్నారు. నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ముఖ్యమంత్రి కూడా మెచ్చుకున్నారని తెలిపారు. అనంతరం గర్భిణీలకు సీమంత కార్యక్రమాలు జరిగాయి. అలాగే చంద్రన్న కానుకలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో సూర్యకళ, మండల తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

మైనార్టీల అభివద్ధికి ప్రభుత్వం కృషి



విశాఖపట్నం, మనం న్యూస్: నగరంలో నిర్వహించిన టిడిపి రూరల్ సమావేశంలో అనకాపల్లి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబుని కలసి మైనార్టీ సమస్యలను టిడిపి మైనార్టీ రూరల్ ప్రధాన కార్యదర్శి మున్నీషా ఆయన దష్టికి తీసుకెళ్లారు.ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు.ఈ క్రమంలోనే పలు ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేసిందని వెల్లడించారు. మైనార్టీ సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి రూరల్ నాయకురాలు అనురాధ తదితరులు పాల్గొన్నారు.అనంతరం ఎమ్మెల్యేకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

ఆరుబయట మలవిసర్జన మానుకోవాలని ర్యాలీ



డుంబ్రిగుడ, మనం న్యూస్: ఆరుబయట మలవిసర్జన మానుకొని మరుగుదొడ్లు ఉపయోగించాలని కోరుతు మండల కేంద్రంలో ఉన్న కస్తుర్బా గాంధీ గురుకులం విధ్యార్థినులు మండల కేంద్రంలో గువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈసందర్బంగా మరుగుదొడ్లు ప్రతీ ఒక్కరు నిర్మించుకోవాలని కోరుతు నినాధాలు చేశారు. ఈ ర్యాలీ కస్తుర్బా గురుకులం నుండి గ్రామవీధులగుండా తహశీల్ద్రర్ కార్యాలయం వరకు సాగింది.అనంతరం కెజిబివి ఎస్ఓ ఉమానాగేశ్వరి మాట్లాడుతు గురుకులం విధ్యార్థినులకు చిన్నతనం నుండే పరిశరాల పరిశుభ్రతపై అవగాహన కలిగిస్తునమని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాములు బాలికలు పాల్గోన్నారు.

వృద్ధుల యోగ క్షేమాలు తెలుసుకున్న కె. శ్యామలాదేవి



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) నగరంలోని ప్రశాంతి వృద్ధాశ్రమంలో ఉన్న వృద్దుల యోగ క్షేమాలను జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి కె. శ్యామలాదేవి అడిగి తెలుసుకున్నారు. ఈమేరకు గురువారం ప్రశాంతి వృద్ధాశ్రమాన్ని ఆమె సందర్శించారు. వృద్ధులకు అందించే వైద్యం, ఆహార సదుపాయాలను ఆమె స్వయంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేసారు. వృద్ధాశ్రమంలో ఉన్న 72 మంది వయోధికులకు ఎప్పుడు ఎటువంటి సమస్యలు వచ్చినా వాటిని పరిష్కరించేందుకు న్యాయసేవాధికార సంస్థ సిద్ధంగా ఉంటుందన్నారు.

బెహరా మనోవికాస కేంద్రాన్ని సందర్శించిన శ్యామలాదేవి



(మనం ప్రతినిధి శ్రీకాకుళం) నగరంలోని పాతహౌసింగ్‌బోర్డు కాలనీలో ఉన్న బెహరా మనోవికాస కేంద్రాన్ని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి గురువారం సందర్శించారు. మానసిక పిల్ల స్థితి , ఆహార వైద్య, సదుపాయాలను గూర్చి అ డిగి తెలుసుకున్నారు. స్పీచ్‌థెరపి విషయంపై సంతృప్తి వ్యక్తంచేసారు. నిర్వాహకులు శేఖర్ , శ్యామలను అభినందించారు.

ఆరుబయట మలవిసర్జనను నిషేధిద్దాం

మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుదాం

ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం. బాబూరావు





(మనం ప్రతినిధి శ్రీకాకుళం) ఆరుబయట మలవిసర్జనను నిషేదించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని ప్రభుత్వ పురుషుల డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.బాబురావు పేర్కొన్నారు. ఈమేరకు గురువారం కమీషనరేట్ ఆఫ్ కాలేజీయేట్ ఎడ్యుకేషన్ వారి ఉత్తర్వుల మేరకు 6వవిడత జన్మభూమి మాఊరు 3వ రోజు కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్రప్రదేశ్ సాధన కోసం ఆరుబయట మలవిసర్జన (ఓడీఎఫ్) నిర్మూలనపై అవగాహన ర్యాలీని కళాశాల విద్యార్థుల చే నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.బాబురావు ఆధ్వర్యంలో రామకృష్ణానగర్, హడ్కోకాలనీ, బలగ, శాంతినగర్ కాలనీ, రిమ్స్ ఆసుపత్రి ప్రాంతాల్లో విద్యార్దులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఆరుబయట మలవిసర్జన పరిసరాల పరిశుభ్రతను దెబ్బతీస్తోందన్నారు. తద్వారా ప్రమాదకర వ్యాదులు వ్యాపించే అవకాశం ఉంటుందన్నారు. బహిరంగ మలవిసర్జన నిర్మూలనపై విద్యార్దులు ఇంటింటా అవగాహన కల్పించి, ప్రభుత్వం కల్పించే మరుగుదొడ్ల నిర్మాణ సహాయాన్ని పొంది వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించేలా చూడాలంటూ విద్యార్ధులకు సూచించారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని, ఆరుబయట మలవిసర్జన కూడదని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలంటూ నినాదాలు చేస్తూ విద్యార్థులు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి. లచ్చన్న, ఐక్యూఏసి కోఆర్డినేటర్ యస్.యస్.యస్.స్వామి, ఎన్‌సీసీ అధ్యాపకులు కార్యాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్దులు పాల్గొన్నారు.

జన్మభూమి మా ఊరు కార్యక్రమం

పాయకరావుపేట మనం న్యూస్: మండలానికి చెందిన పి.యల్.పురం మరియు నామవరం గ్రామంలో ఆయా సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. తద్వారా జన్మభూమి మా ఊరు సభలకు అధ్యక్షత వహించిన తాహశీల్దార్ పాండురంగారెడ్డి అధికారులు అందరిచే జన్మభూమి ప్రతిజ్ఞ చేయించి సభను నిర్వహించారు. ఈ సభలో స్పెషల్ ఆఫీసర్, డిప్యూటీ కలెక్టర్ డి. పుష్పామణిని సభ ప్రారంభం కాకముందే పింఛన్లు పూర్తి స్ధాయిలో అందడం లేదని అలాగే పోలవరం మట్టిని ఇష్టానుసారం పట్టుకొని వెళ్ళిపోతున్నారని పది సంవత్సరాలు అవుతున్నా శిధిలమైన వాటర్ ట్యాంకును ఇంత వరకు పునర్ నిర్మించలేదని అధికారులకు తెలియజేసారు. వెంటనే స్పందించిన స్పెషల్ ఆఫీసర్ వాటి పరిష్కారానికి కృషి చేస్తామని సభకు అడ్డు రావద్దని తెలిపారు. దాంతో ప్రజలు మరింతగా చిన్నపాటి కేకలు వేయగా తహాశిల్దార్ పాండురంగారెడ్డి నచ్చచెప్పడంతో సద్దుమణిగింది. తద్వారా నామవరంలో సర్పంచ్ పల్లా బాబురావు ఆధ్వర్యంలో నిర్వహించిన జన్మభూమి సభ రసాబాసగా సాగింది. ఈ సభలో ఉపాధి హామీ కూలీలక డబ్బులు ఇవ్వలేదని మరియు రెండు సంవత్సరముల నుండి కోటా రెస్ ఇవ్వడం లేదని 15 మంది వృద్ధులు అధికారులకు తెలుపగా డీలరు భవానీని పిలిచి వారి సమస్యను వెంటనే పరిష్కరించాలని వి.ఆర్.ఓ నరేష్‌ను అప్పగించి 15 మందికి కొత్త రేషన్ కార్డులు మంజూరు చేస్తామని తెలిపారు. అదే విధంగా ఈ సభలో ఐ.సి.డి.యస్. సూపర్‌వెజర్ షేక్ రంజన్ బీబీ ఆధ్వర్యంలో డిపూటీ కలెక్టర్ పుష్పామణి చేతుల మీదుగా గ్రామంలో గల గర్భిణి స్త్రీలకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. ఎం.పి.టి.సి.రామల శ్రీను మాట్లాడుతూ సభ టెమ్ పూర్తి కాకముందే సమస్యలను పూర్తిగా వివరించక ముందే సభను ముగించి వేయడం మంచిది కాదని అధికారులతో వాగ్వివాధానికి దిగగా ఎస్.ఐ.బాబురావు నచ్చచెప్పగా సర్దుమణిగింది. ఈ కార్యక్రమంలో పి.యల్.పురం సర్పంచ్ రాజుల నాయుడు, ఎస్.ఐ బాబురావు, ఇ.వో.పి.ఆర్.డి.వెంకటనారాయణ, ఎమ్.ఇ.ఓఈకె.నాగేంద్ర గాంధీ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ వలయంలో జన్మభూమి సభలు సిగ్గు చేటు

అనకాపల్లి, మనం న్యూస్ : పోలీస్ వలయంలో జన్మభూమి సభలు జరుగుతుండడం నిజంగా సిగ్గుచేటని సీపీఐ జిల్లా కార్యదర్శి వైఎన్ భద్రం విమర్శించారు. గురువారం స్ధానిక శ్రామిక సదన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం కోసమని చెబుతున్న జన్మభూమి సభలలో ప్రజలకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదని అన్నారు. ఎవరైనా సమస్యలపై ప్రశ్నిస్తే వారి పట్ల దురుసుగా సమాధానం చెప్పడం లేకుంటే పోటీసుల సహాయంతో బయటకు నెట్టి వేయడం దేశం పాలనకు నిదర్శనమని అన్నారు. గత నాలుగు విడతలలో జరిగిన జన్మభూమి సభలలో పెట్టుకున్న అర్జిల గురించి అడిగితే అతీగతీ లేదని, నిలదీస్తే సమాధానం చెప్పకుండా గెంటి వేయిస్తున్నారని అన్నారు. అధికారులు కూడా అధికారపార్టీ కార్యకర్తలలా ప్రవర్తిస్తున్నారని, జన్మభూమి సభల్లా కాకుండా తమ పార్టీ ప్రచార కార్యక్రమంగా మార్చివేయడం దారుణమని అన్నారు. సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డులు, పింఛన్లు, గృహాలు కూడా అధికారపార్టీ వారికే దక్కుతున్నాయని అన్నారు. నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందక ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో తాకాసి వెంకటేశ్వరరావు, కోన లక్ష్మణ, కోరిబిల్లి శంకరరావు, శ్రీరామదాసు అబ్బులు తదితరులు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా సమస్యలు తెలపాలి

నర్సీపట్నం మనం న్యూస్: పార్టీలకు ఆతీతంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా తెలియజేయవచ్చునని మరియు సి.యమ్ రాకకు సర్వం సిద్ధం అని మంత్రి అయ్యన్నపాత్రుడు తెలిపారు. అలాగే నేడు ధర్మ సాగరంలో జరగబోయే సభకు సి.యమ్.వస్తున్నారని పగడ్భందిగా సమావేశ స్టేజ్‌ను సిద్ధపరచామని తెలిపారు. ఈ సభలో అందరూ తమ సమస్యలను తెలియజేయడానికి ఆవకాశం కుదిరేలా ఎర్పాటులు నిర్వహించామని ప్రతి ఒక్కరు సభ సక్రమంగా సహకరించాలని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమం లో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా ప్రభాకరరావు జన్మదిన వేడుకలు

పూర్ణామార్కెట్, మనం న్యూస్: తెలుగుదేశం పార్టీ దక్షిణ నియోజకవర్గం హాకర్స్ కమిటీ ఛైర్మన్ యర్రబిల్లి ప్రభాకరరావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. చౌల్ట్రీ దరి కుమ్మరివీధి గురువారం ఆయన అభిమానులు ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ తనకు అప్పగించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి పార్టీ అభివృద్ధి కృషి చేస్తాననీ అన్నారు. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందనీ, వాటిని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. 21వ వార్డు టీడీపీ అధ్యక్షులు డొకర రమణ ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు హాజరయ్యారు.

సమస్యలపై టీడీపీని నిలదీయండి

భీమునిపట్నం, మనం న్యూస్: స్థానిక సమస్యలపై తెలుగుదేశం ప్రభుత్వాన్ని నిలదీయమని వైసీపీ నాయకులకు, గ్రామస్తులకు పట్టణ వైసీపీ అధ్యక్షులు అక్కరమాని వెంకటరావు పిలుపునిచ్చారు. గురువారం తగరపువలస పట్టణ కమిటీ పార్టీ కార్యాలయంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వెంకటరావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను మరచి ఆర్భాటంగా జన్మభూమి కార్యక్రమం పేరిట తమ పార్టీ వర్గీయులకె సంక్షేమ పథకాలు కట్టబెడుతున్నారని, దీనిని వ్యతిరేకించాలని తెలియచేసారు. జన్మభూమి జరిగే ప్రతీ చోటా గ్రామ ప్రజలు అధికారులను, టిడిపి నాయకులను నిలదీస్తున్నారని, దీనికి సమాధానం టీడీపీ నాయకులు ఏం చెప్పగలరు అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, జిల్లా కార్యదర్శి అక్కరమాని మంగరాజు, యూత్ ప్రధాన కార్యదర్శి బింగి హరికిరణ్ రెడ్డి, మధు నాయుడు, ఆర్.ప్రభాకర నాయుడు, వాసుపల్లి ఎల్లాజి, కాసరపు పెద్ద ఎల్లాజి, కోండ్రు రామసూరప్పడు, దుంప సాయి రెడ్డి, నమ్మి రాము, బాకీ రమణా రెడ్డి, తుపాకుల అప్పలరాజు, శివారెడ్డి, జీరు సుజాత తదితరులు పాల్గొన్నారు.

శారదానదిలో గుర్తుతెలియని వ్యక్తి మృతి



అనకాపల్లిటౌన్, మనం న్యూస్: అనకాపల్లి మండలంలోని తుమ్మపాల పరిధిలో సుగర్ ప్యాక్టరీ సమీపంలో నడింపల్లి వారి కళ్లాలు వద్ద శారదానదిలో గుర్తుతెలియని మృతదేహం కనుగోన్నారు. స్థానికులు అందించిన వివరాలు ప్రకారం మృతదేహం నీటిలో రెండురోజులుగా ఉండిపోవడంతో బాగా ఉబ్బి, పురుగులు పట్టి కుళ్లి పోవడంతో గుర్తుపట్టడానికి వీలులేకుండా ఉందన్నారు. మృతిడి వయస్సు సుమారు 60 సంవత్సరాలు ఉంటాయని అన్నారు. ఎవరైన చంపి పడేశారా లేదా ఆత్మహత్యకు పాల్పడ్డాడా అన్నది పోలిస్ విచారణలో తేలాల్సిఉంది అని స్థానికులు అన్నారు. మృతదేహన్ని స్థానక విఆర్ఓ సహయంతో పట్టణ పోలిస్‌లు మృతదేహన్ని ఏరియా ఆసుపత్రికి తరలించారు.

వైద్యుల నిర్లక్ష్యంతో శిశువు మృతి



గూడెంకొత్తవీధి, జనవరి 4, మనంన్యూస్: చిన్న నిర్లక్ష్యం చిన్నారిని చిదిమేసింది. ఓ నిండు గర్భిణి ప్రసవం కోసం ప్రభుత్వ దవాఖానాకు వెళితే మాత్రలు ఇచ్చి ఇంటికి పంపించేశారు. మళ్లీ నొప్పులు రావడంతో ఆస్పత్రికి వెళితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. బిడ్డ చనిపోయింది. చావు బతుకుల మధ్య తల్లి కొట్టుమిట్టాడుతోంది. విశాఖ మన్యంలోని చింతపల్లిలో జరిగిన ఈ సంఘటన వైద్యాధికారులు, సిబ్బంది నిర్లక్ష్యానికి అద్దం పడుతోంది. ఇందుకు సంబంధించి బాధిత తండ్రి కుమారస్వామి స్థానిక విలేకర్లకు అందించిన వివరాల మేరకు గూడెంకొత్తవీధి మండలం ఏబులం గ్రామానికి చెందిన సాగిన కుమారస్వామి భార్య ఈశ్వరమ్మ గర్భిణి. ఆమెకు నెలలు నిండటంతో గురువారం ఉదయం నొప్పులు ప్రారంభమయ్యాయి. ఈమెను చింతపల్లిలోని ప్రభుత్వ సామాజిక ఆసుపత్రికి ప్రసవం కోసం తీసుకువెళ్లారు. ఆ సమయంలో విధుల్లో ఉన్న వైద్యులు కేవలం బీపీ పరీక్ష నిర్వహించి ఇప్పుడే ప్రసవం జరగదని ఐరన్ మాత్రలు ఇచ్చి ఇంటికి వెళ్లిపొమ్మని చెప్పారు. దీంతో గర్భిణిని ఇంటికి తీసుకువచ్చారు. అయితే మధ్యాహ్నం సమయంలో మళ్లీ నొప్పులు రావడంతో మళ్లీ అదే ఆసుపత్రికి తీసుకువెళ్లారు. వైద్యులు, సిబ్బంది ప్రసవం చేసినా అప్పటికే మగబిడ్డ చనిపోయింది. మొదట ఆసుపత్రికి తీసుకువచ్చినప్పుడే పూర్తిస్థాయి పరీక్షలు చేయకుండా వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించారని ఫలితంగానే తన బిడ్డ చనిపోయిందని బాధిత తండ్రి కుమారస్వామి ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేస్తానని నిర్లక్ష్యంగా వ్యవహరించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వ్యాధులతో పశువులు మృతి

గూడెంకొత్తవీధి, జనవరి 4, మనంన్యూస్: జీకేవీధి మండలం పెద్ద అగ్రహారం గ్రామంలో పశువులు వ్యాదులతో చనిపోతున్నాయి. ఈ గ్రామంలో నెల రోజుల వ్యవధిలో 30కిపైగా పశువులు చనిపోవడంతో స్థానిక రైతులు ఆందోళన చెందుతున్నారు. అనారోగ్యంగా ఉన్న పశువులు ఒక్క సారిగా వణుకుతూ చనిపోతున్నాయని బాధిత గిరిజనులు తెలిపారు. గత నెలరోజుల్లో గ్రామానికి చెందిన గెమ్మెలి గోవిందరావు, కృష్ణారావు, జయరాం, సుందర్రావు, కొర్ర కృష్ణారావు, జోగినాధం, కాకరి బాబూరావు, పూజారి బాలన్నలతో పాటు గ్రామంలోని మరికొందరి రైతులు పశువులు చనిపోయాయి. దీంతో తాము ఆర్థికంగా నష్టపోతున్నామని ఇప్పటికైనా వైద్యశిబిరం ఏర్పాటు చేసి పశువులను కాపాడాలని వారు కోరారు.

జన్మభూమి మాఊరును సద్వినియోగ పర్చుకోండి

డుంబ్రిగుడ, మనం న్యూస్: ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి మాఊరును సద్వినియోగ పర్చుకోవాలిన ఇన్‌చార్జి ఎంపిడిఓ మినాకుమారి తెలిపారు.ఈసందర్బంగా ఆమె మాట్లాడుతు స్థానిక సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న జన్మభూమి కార్యాక్రమాని గిరిజనులు సద్వినియోగ పర్చుకోవాలని కొరారు.ఈకార్యక్రమంలో తహశీల్దర్ బాలసుందరం,పాల్గోన్నారు.

ప్రాణాలతో చెలగాటం... పట్టించుకోని జివియంసి అధికారులు



గాజువాకః మనం న్యూస్ : వ్యాపార స్వలాభం కొరకు ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడుతూ ఎంతకైనా తెగిస్తున్నారు. ప్రమాదమని తెలిసినా వెనకాడే పరిస్థితులు లేకుండా పోతున్నాయి. ఎంత ప్రమాధకరమంటే ఏసమయంలో ఏం జరుగుతుందో తెలియని పరిస్థితులమధ్య పుట్ పాత్‌ల వద్ద ఉన్న విద్యుత్ ట్రాన్స్ పార్మర్ల ను ఆనుకొని వ్యాపారాలు సాగుతున్నాయి. ప్రధానంగా కొత్త గాజువాక నుండి పాత గాజువాక వరకూ పాదచారుల సౌకర్యం కొరకు జివియంసి నిర్మించిన పుట్ పాత్‌లను అధికారుల కనుసన్నల్లో ఆక్రమించుకుని వ్యాపారులు వారి వ్యాపారాలు సాగిస్తూ పాదచారులను రోడ్డుమీదకి నెట్టి ముప్పుతిప్పలు పెడుతూ ప్రమాదాలకు గురిచేస్తున్న సంఘటనలతో ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఇంత జరుగుతున్నా .జివియంసి అధికారుల్లో మాత్రం చలనం లేకపోవడం దారుణంగా చెప్పవచ్చు. జివియంసి అధికారులు, పుట్ పాత్ వ్యాపారులు కుమ్మక్కైన చేస్తున్న ఇదా అక్రమ వ్యాపారంగా సామాన్యులు సైతం వాపోతున్నారు. ఇది ఒకప్రక్క అయితే మరో ప్రక్క విద్యుత్ ట్రాన్స్ పార్మర్లను ఆనుకొని విద్యుత్ తీగలకు సైతం వస్త్రాలు వేలాడదీసి మరి వ్యాపారాలు సాగిస్తున్నారు. ఏసమయంలో ట్రాన్స్ ఫర్మార్ పేలినా, ఎటువంటి ఇనుప ఊచ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల తీగలకు తగిలినా ఏం ప్రమాదం ముంచుకొస్తుందోనని పాదచారులు, కొనుగోలు దారులు ఆందోళన చెందుతున్నారు. కనీసం విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ల వద్ద ఉన్న చిరువ్యాపారాలనైనా తొలగించి ప్రజల ప్రాణాలను కాపాడాలని పాదచారులు విన్నవిస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగి ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లితే ఎవరు బాధ్యత వహిస్తారని అధికారులను ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ మధ్యకాలంలో గాజువాకలో గల వస్త్ర దుఖాణం వద్ద ట్రాన్స్ ఫార్మర్ తీగ తగిలి సెక్యూరిటీ గార్డు మృతి చెందిన సంఘటనను ప్రజలు ఇంకామరువక ముందే మరో ప్రమాదం ఎక్కడజరుగుతుందోనని భయం గుప్పెట్లో రోడ్లపై నడుస్తున్నారు. ట్రాన్స్ ఫార్మర్ పేలితే ఎంత ప్రమాదం జరుగుతుందోనని తెలిసినా ఇలా ఎదుటివారి ప్రాణాలతో చెలగాటం ఆడే పరిస్థితులు గాజువాకలో ఎందుకు చోటు చేసుకొంటున్నాయనేది కోటానుకోట్ల అర్థం కాని ప్రశ్నగా మిగులుతుంది. ఒక ప్రక్క పండుగల సీజన్ కావడం, షాపింగ్ చేసేందుకు వచ్చే జనాలతో రోడ్లు కిటకిటలాడుతూ ఉంటాయి. అటువంటి సమయంలో ట్రాన్స్‌పార్మర్ల వద్ద ఎటువంటి ప్రమాదం సంభవించినా వందలమంది ప్రాణాలకు ముప్పు వాటిల్లే ప్రమాదం పొంచి ఉందనేది వ్యాపారులే కాకుండా జనాలు ఆందోళన చెందుతుంటే అధికారులు మాత్రం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తున్న తీరుపై ప్రజల వద్ద నుండి పెద్దఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి, ఇప్పటికైనా జివియంసి అధికారులు కనీసం విద్యుత్ ట్రాన్స్‌పార్మర్ల వద్ద చేస్తున్న చిరువ్యాపార దుఖాణాలను తొలగించి ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ ఇనుప కంచె వేయాలని ఎటువంటి వ్యాపారాలు నిర్వహించకుండా చూడాలని వారు విన్నవిస్తున్నారు. మరి అధికారుల పాత్ర ఏవిధంగా ఉంటుందో వేచి చూడాల్సిందే..!

పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

గాజువాకః మనం న్యూస్; జోన్5 పరిధిలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఎమ్మెల్సీ యంవివిఎస్ మూర్తికి జోన్ కమీషనర్ ఆర్ సోమన్నారాయణ వివరించారు. కార్యక్రమంలో భాగంగా గురువారం జన్మభూమి కార్యక్రమంలో పాల్గోనేందుకు గాజువాక విచ్చేసిన ఆయన కొద్దిసేపు జోన్ కమీషనర్ చాంబర్లో ఎమ్మెల్యే పల్లా, జెడ్సీ సోమన్నారాయణ, ఎయంహెచ్ఓ జయరాం తదితర అధికారులతో సమావేశమై స్థానికంగా జరుగుతున్న అభివృద్ది పనులపై ఆరాతీసారు. ప్రదానంగా రోడ్లవెడెల్పు కార్యక్రమం శ్రీకారం చుట్టినట్లు, డ్రైనేజీ వ్యవస్థను పునరుద్దరిస్తున్నాట్లు తెలిపారు. ఎన్‌టిఆర్ పధకం ద్వారా నిర్మించనున్న ఇళ్ళ నిర్మాణలను వాటి విధివిధానాలను వివరించారు. ఎక్కువ అంతస్తులు ఉన్నట్లైతే లిఫ్ట్ సౌకర్యం ఉండేలా చూడాలని ఆలోచిస్తున్నాట్లు, ప్రైవేటు అపార్టుమెంట్లకు ఉండే సౌకర్యాలన్నీ ప్రభుత్వం అందించనున్న అపార్టుమెంట్లకు ఉండేవిధంగా నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు ఎమ్మెల్సీకి వివరించారు. గాజువాకలో పారిశుధ్య నివారణకు పెద్దపీటవేస్తున్నట్లు వివరించారు. గత సంవత్సరం కంటే మరింత సుందరంగా గాజువాకను తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. స్థం ఎరియాల్లో పారిశుధ్యం మరింత మెరుగుపర్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ పల్లా శ్రీనివాస్, తెదెపా నేతలు నల్లూరి సూర్యనారాయణ, బలిరెడ్డి నాగేశ్వరరావు, పప్పు శంకరావు, దొడ్డిరమణ, తదితరులు పాల్గోన్నారు.

రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరువు: ఐద్వా ఆందోళన

గాజువాకః మనం న్యూస్ : రాష్ట్రంలో మహిళలకు రక్షణ పూర్తి స్థాయిలో కరువైందని అఖిల బారత ప్రజాతంత్ర మహిళా సంఘం గురువారం గాజువాక కూడలివద్ద ఆందోళనతో పాటుగా విద్యార్దులు, మహిళలచే సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీ తరహాలో దువ్వాడలో మూగ, చెవుడు కలిగిన మైనర్ బాలికను అత్యాచారం చేస్తే నిందితులుగా ఉన్న వారిలో కొందరిని కాపాడే ప్రయత్నాలను పోలీస్ వ్యవస్థ నిర్వహించిందని తెలిపారు. బాధిత బాలికకు డబ్బు ఆశ చూపించిన వారిలో కొందరిని వదిలి పెట్టి కేసును నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. 498 ఎ చట్టాన్ని సవరణ చేయరాదని తెలిపారు. తక్షణమే కంపెనీ ప్రతినిదులను అరెస్టు చేసి బాధిత బాలికకు న్యాయం చెయ్యాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కె సంతోషం,మంగవేణి, సుభ ద్రా దేవి, రాధ, స్వర్ణలత తదితరులు పాల్గోన్నారు.

పోలీస్ పహారా మధ్య జన్మభూమిమాఊరు

గాజువాకః మనం న్యూస్: ప్రజలకు చేరువ కావలసిన జన్మభూమి మాఊరు పోలీస్ పహారా మధ్య సాగుతుంది. ఈ నెల2వ తేదీ నుండి ప్రారంభమైన జన్మభూమిమాఊరు కార్యక్రమాలు అందోళనలు, ఉదృతాలమధ్య కొనసాగుతున్నాయి. 63,64 వార్డులకు గాను బుధవారం గాజువాక జిలా పరిషత్ హైస్కూల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాబాసాగా మారడంతో అదికారులు కంగుతిన్నారు. రాష్ట్రప్రభుత్వం అందిస్తున్న ప్రభుత్వ పథకాలు తెదెపా కార్యకర్తలకు, నాయకులకే అందిస్తున్నారని వైసిపి నాయకులు జన్మభూమి కార్యక్రమాల్లో ఆందోళన చేపట్టడంతో ఆందోళనలమధ్య సాగుతున్నాయి. నేడు జివియంసి జోన్5 కార్యాలయం వద్ద 60,61 వార్డులకు జరుగుతున్న జన్మభూమిలో వైసిపి, కాంగ్రెస్ పార్టీలకు చెందిన నాయకులు అదికారులను నిలదీసే కార్యమాలు చేపట్టనున్నట్లు పోలీసులకు సమాచారం అందడంతో పోలీస్ గస్తీ పెంచి పోలీస్ పహారాలో నేడు జన్మభూమి కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి వచ్చేవారిని వివరాలు గేటు భయట అడిగి మరీ లోనికి పంపుతున్న తీరుతో ప్రజలు ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. జన్మభూమిలో సమస్యలు ధరఖాస్తుల రూపంలో అందించాలని అధికారులే ప్రచారం చేసారని, తీరా సభాస్థలానికి వచ్చేవారిని పోలీసులతో అడ్డగించి తమను అవమానిస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఇదేనా జన్మభూమిమాఊరు అంటూ ప్రజలు అధికారులను నిలదీస్తున్నారు.

బాక్సైట్ తవ్వకాల రద్దు కు వైసిపి డిమాండ్

గూడెంకొత్తవీధి, జనవరి 4, మనంన్యూస్: బాక్సైట్ తవ్వకాలను నిలివేతకు జారీ చేసిన 97జీఓను అమలు చెయ్యాలని వైకాపా మండల అధ్యక్షుడు, దామనాపల్లి సర్పంచ్ కుందిరి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం జీకేవీధి మండలం వంచులలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో బాక్సైట్ తవ్వకాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. బాక్సైట్‌ను తవ్వకాల అనుమతులు రద్దు చేయకుండా గిరిజన ఎమెమల్యేలను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కొనుగోలు చేస్తూ వారి ద్వారా తవ్వకాలు సాగించే ప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే బాక్సైట్ తవ్వకాల అనుమతులు రద్దు చెయ్యాలని డిమాండ్ చేస్తూ స్థానిక తహసీల్దారు చిరంజీవిపడాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో వంచుల సర్పంచ్ కాంతమ్మ, వైకాపా నాయకులు జోగిరాజు, ప్రసాద్, రాజేష్, చిన్నబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించండి

గూడెంకొత్తవీధి, జనవరి 4, మనంన్యూస్: ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని జీకేవీధి తహసీల్దారు చిరంజీవి పడాల్ సూచించారు. గురువారం జీకేవీధిలో ఏపీటీఎఫ్ డైరిని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు సమస్యలపై అలుపెరుగని పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఫలితంగా ఉపాధ్యాయులకు మేలు జరుగుతుందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షుడు రెడ్డి వెంకటేశ్వర్లు, జ్యోత్న్స, మల్లేశ్వరరావు, ఆర్‌ఐలు దుమంతి సత్యనారాయణ, గంతన్న తదితరులు పాల్గొన్నారు.

శుక్రవారం
5 | జనవరి
2018
www.manamnews.com
మనం మార్గం

భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?

1. గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
   1) సింగ్‌భమ్ - జార్ఖండ్
   2) బైలదిల్ల - చత్తీస్‌గఢ్
   3) కియోంజహార్ - పశ్చిమ బెంగాల్
   4) కుద్రేముఖ్ - కర్ణాటక
2. భారతదేశంలో అధికంగా లభించే ముడి ఇనుప ఖనిజం ఏది?
   1) హెమటైట్ 2) మాగ్నటైట్
   3) లియోనైట్ 4) సిడరైట్
3. ఆంధ్రప్రదేశ్‌లోని అగ్నిగుండాల దేనికి ప్రసిద్ధి?
   1) మాంగనీసు 2) రాగి
   3) బాక్సైట్ 4) గ్రాఫైట్
4. బ్యాటరీల తయారీలో ఉపయోగించే ఖనిజం?
   1) సీసం 2) రాగి
   3) మాంగనీస్ 4) రాతినార
5. భారత్ నుంచి ఇనుప ఖనిజాన్ని ఎక్కువగా దిగుమతి చేసుకుంటున్న దేశం ఏది?
   1) యూఎస్ఏ 2) ఇంగ్లండ్
   3) దక్షిణాఫ్రికా 4) జపాన్
6. ఏ ఖనిజం నుంచి అల్యూమినియం తయారుచేస్తారు?
   1) మాంగనీస్ 2) బాక్సైట్
   3) క్రోమైట్ 4) ముగ్గురాయి
7. బాక్సైట్ గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి?

గనులు	రాష్ట్రం
i. కమ్మన గండి	a) ఒడిశా
ii. కలహండి	b) మధ్యప్రదేశ్
iii. కొల్హాపూర్	c) కర్ణాటక
iv. కాట్ని	d) మహారాష్ట్ర

   1) i-c, ii-d, iii-b, iv-a
   2) i-c, ii-a, iii-b, iv-d
   3) i-c, ii-a, iii-d, iv-b
   4) i-d, ii-a, iii-b, iv-c
8. సెరామిక్ వస్తువుల తయారీలో ఉపయోగించే ముడి సరుకు?
   1) అభ్రకం 2) గ్రానైట్
   3) ఫెల్డ్‌స్పార్ 4) బెరైటీస్
9. వైద్య అవసరాల కోసం ఉపయోగించే ఖనిజం?
   1) ఫెల్డ్‌స్పార్ 2) మాంగనీస్
   3) సున్నపురాయి 4) బెరైటీస్
10. బాక్సైట్ నిల్వలు అత్యధికంగా ఉన్న రాష్ట్రం ఏది?
    1) జార్ఖండ్ 2) ఒడిశా
    3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్
11. కిందివాటిలో విద్యుత్ నిరోధకం ఏది?
    1) అభ్రకం 2) అల్యూమినియం
    3) రాగి 4) వెండి
12. బైలదిల్ల దేనికి ప్రసిద్ధి?
    1) రాగి 2) బొగ్గు
    3) ఇనుము 4) బాక్సైట్
13. మండి దేనికి ప్రసిద్ధి?
    1) జిప్సం 2) రాతి ఉప్పు
    3) కియోనైట్ 4) ఫాస్పేట్
14. జిప్సంను అత్యధికంగా ఉత్పత్తి చేసే రాష్ట్రం ఏది?
    1) జార్ఖండ్ 2) చత్తీస్‌గఢ్
    3) ఒడిశా 4) రాజస్థాన్
15. భారత్‌లో జిర్కోనియం లభించే ప్రాంతం?
    1) విశాఖ తీరం 2) కేరళ తీరం
    3) ముంబై తీరం 4) గుజరాత్ తీరం
16. థోరియం ఏ ఖనిజం నుంచి లభిస్తుంది?
    1) యురేనియం 2) టైటానియం
    3) జిర్కోనియం 4) మోనజైట్
17. భారతదేశంలో మొదటి చమురు బావి ఏది?
    1) నహర్ కాటియా 2) అంకాలేశ్వర్
    3) దిగ్భాయ్ 4) నవగావ్
18. ఖేత్రి గనులు దేనికి ప్రసిద్ధి?
    1) రాగి 2) బాక్సైట్
    3) బంగారం 4) అభ్రకం
19. కిందివాటిలో సరికాని జత ఏది?
    1) నహర్ కాటియా - అసోం
    2) జ్వాలాముఖి - గుజరాత్
    3) మిడ్నాపూర్ - పశ్చిమ బెంగాల్
    4) లాప్‌టంగ్ పుంగ్ - అరుణాచల్‌ప్రదేశ్
20. ఆంధ్రప్రదేశ్‌లోని ముక్కాముల ఇసుక దిబ్బల్లో లభించే ఖనిజం ఏది?
    1) థోరియం 2) జిర్కోనియం
    3) యురేనియం 4) ఇల్మనైట్
21. పిచ్‌బ్లెండ్ ముడి ఖనిజం నుంచి లభించేది?
    1) జిర్కోనియం 2) యురేనియం
    3) థోరియం 4) టైటానియం
22. యురేనియం లభించే జాదుగూడ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) బిహార్ 2) రాజస్థాన్
    3) మధ్యప్రదేశ్ 4) జార్ఖండ్
23. చమురుశుద్ధి కర్మాగారాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) కోయలీ - గుజరాత్
    2) బోంగైగావ్ - అసోం
    3) బదోని - జార్ఖండ్
    4) హల్దియా - పశ్చిమ బెంగాల్
24. చమురు లభించే ప్రాంతాలు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) రుద్రసాగర్ - ఒడిశా
    2) అంకాలేశ్వర్ - గుజరాత్
    3) మొరాన్ - అసోం
    4) నారీమనం - తమిళనాడు
25. మానవుడు ఉపయోగించిన తొలి లోహం ఏది?
    1) వెండి 2) జింక్
    3) రాగి 4) సీసం
26. లిగ్నైట్ రకపు బొగ్గు నిల్వలకు ప్రసిద్ధి చెందిన గనులు ఏవి?
    1) రాణీగంజ్ 2) కొత్తగూడెం
    3) ఝరియా 4) నైవేలీ
27. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) ఝరియా - జార్ఖండ్
    2) రాణీగంజ్ - పశ్చిమబెంగాల్
    3) తాల్చేర్ - చత్తీస్‌గఢ్
    4) పెంచ్ లోయ - మధ్యప్రదేశ్
28. దేశంలో మొదటి బొగ్గు గని ఏది?
    1) రాణీగంజ్ 2) ఝరియా
    3) తాల్చేర్ 4) డాల్టన్‌గంజ్
29. దేశంలో అతిపెద్ద బొగ్గు గని ఏది?



కాంపిటీటివ్ ఎగ్జామ్స్
జాగ్రఫీ

    1) కోర్బా 2) డార్జిలింగ్
    3) ఝరియా 4) సింగ్రౌలి
30. మనదేశంలో ఎక్కువగా లభించే బొగ్గు రకం ఏది?
    1) లిగ్నైట్ కోల్
    2) బిట్యుమినస్ కోల్
    3) ఆంత్రసైట్ కోల్ 4) పీట్
31. కోలార్, హట్టి గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
    1) వజ్రాలు 2) రాగి
    3) వెండి 4) బంగారం
32. పెన్సిల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
    1) గ్రానైట్ 2) గ్రాఫైట్
    3) ఫాస్ఫేట్ 4) డోలమైట్
33. థోరియం ఎక్కువగా లభించే రాష్ట్రం ఏది?
    1) ఒడిశా 2) మధ్యప్రదేశ్
    3) కేరళ 4) మహారాష్ట్ర
34. ద్రవ బంగారం అని దేన్ని పిలుస్తారు?
    1) పెట్రోలియం 2) ప్లాటినం
    3) పైరైట్ 4) థోరియం
35. కిందివాటిలో గోండ్వానా బొగ్గు గనులు ఉన్న రాష్ట్రమేది?
    1) తమిళనాడు 2) మధ్యప్రదేశ్
    3) మేఘాలయ 4) హిమాచల్‌ప్రదేశ్
36. ఉదయ్‌పూర్ జిల్లాలోని జావర్ గనులు దేనికి ప్రసిద్ధి చెందినవి?
    1) సీసం 2) బాక్సైట్
    3) జింక్ 4) బంగారం
37. మధ్యప్రదేశ్‌లోని పన్నా దేనికి ప్రసిద్ధి?
    1) వజ్రాలు 2) ఇల్మనైట్
    3) బాక్సైట్ 4) డోలమైట్
38. భటిండా చమురు శుద్ధి కర్మాగారం ఉన్న రాష్ట్రం?
    1) అసోం 2) గుజరాత్
    3) మహారాష్ట్ర 4) పంజాబ్
39. చమురుశుద్ధి కర్మాగారాలకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) జామ్‌నగర్ - గుజరాత్
    2) నుమాలీగిరి - కేరళ
    3) పానిపట్ - హరియాణా
    4) బినా - మధ్యప్రదేశ్
40. కిందివాటిలో కియోంజహార్ మాంగనీస్ గనులు ఉన్న రాష్ట్రం?
    1) ఒడిశా 2) జార్ఖండ్
    3) పశ్చిమబెంగాల్ 4) బిహార్
41. స్టెయిన్‌లెస్ స్టీల్ తయారీలో దేన్ని ఉపయోగిస్తారు?
    1) డోలమైట్ 2) క్రోమైట్
    3) అల్యూమినియం 4) జింక్
42. కిందివాటిలో అణు ఖనిజం కానిది ఏది?
    1) జిర్కోనియం 2) ఇల్మనైట్
    3) బొగ్గు 4) టైటానియం
43. కిందివాటిలో అలోహ ఖనిజం కానిది ఏది?
    1) మాంగనీస్ 2) మైకా
    3) ముగ్గురాయి 4) రాతినార
44. కిందివాటిలో మెరిసే ఖనిజం ఏది?
    1) సున్నపురాయి 2) నికెల్
    3) టంగ్‌స్టన్ 4) మైకా
45. అత్యంత నాణ్యమైన బొగ్గు ఏది?
    1) ఆంత్రసైట్ 2) బిట్యుమినస్
    3) లిగ్నైట్ 4) పీట్
46. బ్రౌన్‌కోల్ అని దేన్ని పిలుస్తారు?
    1) బిట్యుమినస్ 2) పీట్
    3) లిగ్నైట్ 4) ఆంత్రసైట్
47. బంగారం ఏ శిలల్లో లభిస్తుంది?
    1) అవక్షేప శిలలు 2) బసాల్ట్ శిలలు
    3) క్వార్ట్జ్ శిలలు 4) నీస్ శిలలు
48. కాంబె చమురు క్షేత్రాలు ఉన్న రాష్ట్రం?
    1) అసోం 2) మహారాష్ట్ర
    3) ఒడిశా 4) గుజరాత్
49. కిందివాటిలో రాతినార అని దేన్ని పిలుస్తారు?
    1) జనపనార 2) సున్నపురాయి
    3) ఆస్‌బెస్టాస్ 4) డోలమైట్
50. ఇనుప గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

గనులు	రాష్ట్రం
i. సేలం	a) మహారాష్ట్ర
ii. కోజికోడ్	b) తమిళనాడు
iii. కమ్మన్‌గండి	c) కేరళ
iv. రత్నగిరి	d) కర్ణాటక

    1) i-a, ii-d, iii-b, iv-c
    2) i-c, ii-d, iii-b, iv-a
    3) i-c, ii-a, iii-d, iv-b
    4) i-b, ii-c, iii-d, iv-a
51. ఇనుప ఖనిజ గనులకు సంబంధించి కిందివాటిలో సరికాని జత?
    1) మయూర్‌భంజ్ - ఒడిశా
    2) చిత్రదుర్గ్ - కర్ణాటక
    3) సుందర్‌గఢ్ - పశ్చిమబెంగాల్
    4) చంద్రాపూర్ - మహారాష్ట్ర
52. భాండారా క్రోమైట్ గని ఉన్న రాష్ట్రం?
    1) కర్ణాటక 2) బిహార్
    3) ఒడిశా 4) మహారాష్ట్ర
53. బొగ్గు గనులు, అవి ఉన్న రాష్ట్రాలకు సంబంధించి కిందివాటిని జతపరచండి.

బొగ్గు గనులు	రాష్ట్రం
i. చంద్రలోయ	a) మేఘాలయ
ii. మాకుమ్	b) ఉత్తరప్రదేశ్
iii. ధర్మగిరి	c) హిమాచల్‌ప్రదేశ్
iv. నామ్‌చిక్	d) అసోం

    1) i-b, ii-a, iii-d, iv-c
    2) i-b, ii-d, iii-a, iv-c
    3) i-c, ii-d, iii-a, iv-b
    4) i-c, ii-a, iii-d, iv-b
54. చమురు లభించే మూమ్‌భాగ ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) త్రిపుర 2) అసోం
    3) గుజరాత్ 4) మహారాష్ట్ర
55. కిందివాటిలో పశ్చిమ బెంగాల్‌కు చెందని బొగ్గు గని ఏది?
    1) డార్జిలింగ్ 2) బుర్ద్వాన్
    3) హజారీబాగ్ 4) పురూలియా
56. కోసంబ చమురు లభించే ప్రాంతం ఏ రాష్ట్రంలో ఉంది?
    1) మహారాష్ట్ర 2) గుజరాత్
    3) త్రిపుర 4) అసోం
57. వార్ధా లోయ ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
    1) జింక్ 2) బొగ్గు
    3) రాగి 4) అభ్రకం
58. కిందివాటిలో ఒడిశాకు చెందని బొగ్గు గని?
    1) చిరిమిరి 2) సుందర్‌గఢ్
    3) సంబల్‌పూర్ 4) హిమగిరి
59. హీరా, పొన్న చమురు బావులు ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
    1) అసోం 2) పశ్చిమ బెంగాల్
    3) అరుణాచల్‌ప్రదేశ్
    4) మహారాష్ట్ర
60. డేగనా ప్రాంతం ఏ ఖనిజానికి ప్రసిద్ధి చెందింది?
    1) బొగ్గు 2) చమురు
    3) టంగ్‌స్టన్ 4) నికెల్

సమాధానాలు

1) 3;	2) 1;	3) 2;	4) 3;
5) 4;	6) 2;	7) 3;	8) 3;
9) 4;	10) 2;	11) 1;	12) 3;
13) 2;	14) 4;	15) 2;	16) 4;
17) 3;	18) 1;	19) 2;	20) 4;
21) 2;	22) 4;	23) 3;	24) 1;
25) 3;	26) 4;	27) 3;	28) 1;
29) 3;	30) 2;	31) 4;	32) 2;
33) 3;	34 1;	35) 2;	36) 3;
37) 1;	38) 4;	39) 2;	40) 1;
41) 2;	42) 3;	43) 1;	44) 4;
45) 1;	46) 3;	47) 3;	48) 4;
49) 3;	50) 4;	51) 3;	52) 4;
53) 3;	54) 1;	55) 3;	56) 2;
57) 2;	58) 1;	59) 4;	60) 3.

మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?

1. కిందివారిలో మండల పరిషత్ సమావేశాల్లో పాల్గొనే అధికారం ఉండి, ఓటు హక్కు లేని వారెవరు?
1) ఎన్నికైన సభ్యులు
2) కోఆప్టెడ్ సభ్యులు
3) మండలానికి చెందిన రాజ్యసభ సభ్యులు
4) మండలానికి చెందిన సర్పంచ్‌లు

2. పంచాయతీలను రాష్ట్ర ప్రభుత్వం ఏ విధంగా నియంత్రిస్తుంది?
1) సిబ్బంది నియామకం
2) అకౌంట్ల తనిఖీ
3) నిధుల మంజూరు 4) పైవన్నీ

3. స్థానిక స్వపరిపాలనను ఒక రాష్ట్ర అంశంగా ఏ చట్టంలో పేర్కొన్నారు?
1) మింటో మార్లే చట్టం - 1909
2) మాంటేగ్ - చెమ్స్‌ఫర్డ్ చట్టం - 1919
3) భారత ప్రభుత్వ చట్టం - 1935
4) భారత స్వాతంత్ర్య చట్టం - 1947

4. ప్రస్తుత పంచాయతీరాజ్ వ్యవస్థకు మూలం?
1) అశోక్ మెహతా కమిటీ
2) బల్వంతరాయ్ మెహతా కమిటీ
3) వసంతరావ్ నాయక్ కమిటీ
4) రాజమన్నార్ కమిటీ

5. కిందివాటిలో పంచాయతీరాజ్ చట్టం - 1992కి సంబంధించిన అంశం ఏది?
1) వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి, ప్రాథమిక విద్య, సామాజిక అడవులు లాంటి అనేక అంశాలు చేర్చారు
2) నిర్దేశించిన సమయంలో అన్ని స్థానాలకు తప్పనిసరిగా ఎన్నికలు నిర్వహించాలనే నిబంధన
3) పంచాయతీల్లోని స్థానాల్లో మూడింట ఒక వంతు మహిళలకు కేటాయింపు
4) పంచాయతీ సభ్యుల్లో క్రమశిక్షణ, జవాబుదారీతనం తీసుకురావడానికి వారికి జీతం ఇవ్వడం

6. జతపరచండి
జాబితా-1
i) సామాజికాభివృద్ధి పథకం
ii) జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం
iii) పంచాయతీరాజ్ వ్యవస్థ
iv) నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ
జాబితా - 2
a. 1959 అక్టోబర్ 2
b. 1993 ఏప్రిల్ 24
c. 1952 అక్టోబర్ 2
d. 1953 అక్టోబర్ 2
1) a-iv, b-iii, c-ii, d-i
2) a-iii, b-iv, c-i, d-ii
3) a-ii, b-iii, c-iv, d-i
4) a-iii, b-i, c-iv, d-ii

7. భారతదేశంలో స్థానిక ప్రభుత్వాలకు సంబంధించి కిందివాటిలో సరికానిది?
1) భారత రాజ్యాంగం ప్రకారం స్థానిక ప్రభుత్వం సమాఖ్య వ్యవస్థలో ఒక స్వతంత్ర స్థాయిని కలిగి ఉండటం
2) స్థానిక ప్రభుత్వ సంస్థల్లో 33 శాతం సీట్లు మహిళలకు కేటాయించారు
3) స్థానిక సంస్థలకు ఆర్థిక వనరులను ఒక కమిషన్ కేటాయిస్తుంది
4) స్థానిక సంస్థల ఎన్నికలను ఒక కమిషన్ నిర్వహిస్తుంది

8. పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి కిందివాటిలో అశోక్ మెహతా కమిటీ సిఫారసు కానిది ఏది?
1) పంచాయతీరాజ్‌లో రాజకీయ పార్టీలు ప్రత్యక్షంగా పాల్గొనడం
2) రెండంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ
3) రాజ్యాంగపరమైన రక్షణ
4) జిల్లా పరిషత్‌లకు పరిమిత అభివృద్ధి కార్యక్రమ విధులు

9. పెసా చట్టం - 1996ను ఎవరి సిఫారసుల మేరకు రూపొందించారు?
1) దిలీప్‌సింగ్ భూరియా
2) దంత్‌వాలా 3) వివిఎస్ రమాదేవి
4) ఎం.టి.రాజు

10. జిల్లా ప్రణాళికా కమిటీ గురించి ఏ రాజ్యాంగ ప్రకరణలో పేర్కొన్నారు?
1) 243 (ఎ) 2) 243 (జెడ్ బి)
3) 243 (జెడ్ సి) 4) 243 (జెడ్ డి)

11. కిందివాటిలో సరైన జత ఏది?
ఎ) అశోక్ మెహతా కమిటీ - రెండంచెల వ్యవస్థ
బి) ఎల్.ఎం.సింఘ్వీ కమిటీ - న్యాయ పంచాయతీలు
సి) హన్మంతరావు కమిటీ - జిల్లా ప్రణాళిక
డి) దంత్‌వాలా కమిటీ - బ్లాక్ లెవల్ ప్రణాళిక
1) ఎ, బి 2) సి, డి
3) ఎ, బి, సి, డి 4) పైవేవీకావు

12. పంచాయతీల పనితీరు బలహీనపడటానికి కారణం?
1) నిర్ణీత కాలానికి సక్రమంగా ఎన్నికలు నిర్వహించకపోవడం
2) విధులను సక్రమంగా నిర్వహించకపోవడం
3) అవసరమైన విధులు, నిధులను అధికారులకు ఇవ్వకపోవడం
4) పైవన్నీ

13. గ్రామసభకు సంబంధించి కిందివాటిలో సరైంది ఏది?
1) 1994లో ప్రకరణ 243 (ఎ) పంచాయతీ చట్టం సెక్షన్ 6 ప్రకారం ఏర్పాటు
2) ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది
3) గ్రామ పంచాయతీ గ్రామసభకు జవాబుదారీగా ఉంటుంది
4) పైవన్నీ సరైనవే

14. కిందివాటిలో గ్రామపంచాయతీ తప్పనిసరి విధి ఏది?
1) గ్రామ పారిశుద్ధ్య నిర్వహణ
2) జనన, మరణాల నమోదు
3) స్మశాన వాటికల నిర్వహణ
4) పైవన్నీ

15. 73వ రాజ్యాంగ సవరణ ద్వారా పొందుపరిచిన అధికరణలోని లేని అంశం ఏది?
1) మూడంచెల పంచాయతీ వ్యవస్థ
2) కుల పంచాయతీల స్థాపన
3) షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ జాతుల వారికి స్థానాల్లో రిజర్వేషన్
4) రాష్ట్ర ఎన్నికల సంఘాల స్థాపన

16. పంచాయతీరాజ్‌పై అశోక్‌మెహతా కమిటీని నియమించినప్పుడు భారత ప్రధాని ఎవరు?
1) ఇందిరాగాంధీ 2) మొరార్జీ దేశాయ్
3) చౌదరి చరణ్‌సింగ్ 4) వీపీ సింగ్

17. 1964లో భారతదేశంలో నెలకొల్పిన తొలి పట్టణాభివృద్ధి సంస్థ ఏది?
1) ఢిల్లీ 2) బాంబే
3) మద్రాస్ 4) హైదరాబాద్

18. కిందివాటిలో గ్రామపంచాయతీ అధికారం ఏది?
1) పన్నులు విధించడం, ఖర్చు చేయడం
2) శాంతిభద్రతలను కాపాడటం
3) ప్రభుత్వం నుంచి గ్రాంటులు పొందే అధికారం ఉంది
4) ప్రభుత్వం అనుమతి పొందిన విధంగా పన్నులు, ఫీజుల వసూళ్లు, ఖర్చు చేయడం



కాంపిటీటివ్ ఎగ్జామ్స్

పాలిటీ

19. చట్ట ప్రకారం క్రమం తప్పకుండా గ్రామ పంచాయతీలను ఎవరు ఆడిట్ చేస్తారు?
1) భారత కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
2) స్టేట్ ఆడిట్ సంచాలకులు
3) అకౌంటెంట్ జనరల్
4) ట్రెజరీలు, లెక్కల సంచాలకులు

20. గాంధీజీ అధికార వికేంద్రీకరణకు మద్దతు తెలపడానికి కారణం?
1) వికేంద్రీకరణ ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజలకు భాగస్వామ్యం కల్పించడం
2) భారతదేశంలో గతంలో అధికార వికేంద్రీకరణ ఉంది
3) వికేంద్రీకరణ పారిశ్రామిక ప్రగతికి దారితీస్తుంది
4) వికేంద్రీకరణ మతతత్వ పోకడలను నివారిస్తుంది

21. కిందివాటిలో గ్రామ పంచాయతీ విధించి, వసూలు చేసే పన్ను ఏది?
1) ఆదాయ పన్ను 2) అమ్మకం పన్ను
3) వృత్తి పన్ను 4) ఇంటి పన్ను

22. మున్సిపల్ కౌన్సిల్ మున్సిపాలిటీలోని ఒక?
1) కార్యనిర్వాహక విభాగం
2) చర్చా విభాగం 3) న్యాయ విభాగం
4) అర్ధ న్యాయ విభాగం

23. సర్పంచ్‌ను ఏ విధంగా తొలగిస్తారు?
1) అవిశ్వాస తీర్మానం
2) మండల పరిషత్ తీర్మానం
3) గ్రామసభ తీర్మానం
4) జిల్లా కలెక్టర్ ఆదేశం

24. ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాలు కిందివాటిలో తొలిసారిగా ఏ స్థానిక ప్రభుత్వ వ్యవస్థను అమలు చేశారు?
1) మండల వ్యవస్థ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) మున్సిపల్ వ్యవస్థ 4) పైవన్నీ

25. నోటిఫైడ్ ఏరియా కమిటీ స్థాపన?
1) రాష్ట్ర ప్రభుత్వం తప్పనిసరిగా తన గెజిట్‌లో ప్రకటించాలి
2) మున్సిపల్ కమిషనర్ ఆమోదం తప్పనిసరి
3) జిల్లా కలెక్టర్ ఆమోదం తప్పనిసరి
4) పైవేవీకాదు

26. జిల్లా పరిషత్.. అభివృద్ధి పనులతోపాటు కిందివాటిలో దేనికి కూడా బాధ్యత వహిస్తుంది?
1) నియంత్రణ పనులు
2) సాధారణ నిర్వర్తిత పనులు
3) పై రెండూ 4) పైవేవీ కాదు

27. బల్వంతరాయ్ మెహతా కమిటీని దేని పనితీరును అధ్యయనం చేయడానికి నియమించారు?
1) ప్రజాస్వామ్య వికేంద్రీకరణ
2) పంచాయతీరాజ్ వ్యవస్థ
3) గ్రామీణాభివృద్ధి పాలన
4) సమాజాభివృద్ధి కార్యక్రమం

28. కిందివాటిలో ప్రజాస్వామ్య వికేంద్రీకరణకు జరిగిన ప్రయత్నం ఏది?
1) సమాజాభివృద్ధి కార్యక్రమం
2) జాతీయ విస్తరణ సేవ
3) పంచాయతీరాజ్ వ్యవస్థ 4) పైవన్నీ

29. గ్రామసభకు గ్రామపంచాయతీ సభ్యులను రీకాల్ చేసే అధికారాన్ని ఇచ్చిన రాష్ట్రం?
1) పశ్చిమ బెంగాల్ 2) మధ్యప్రదేశ్
3) కర్ణాటక 4) ఒడిశా

30. పంచాయతీరాజ్ సంస్థల ఏర్పాటు?
1) రాష్ట్ర శాసనసభ రూపొందించిన చట్టం ద్వారా
2) పార్లమెంటు రూపొందించిన చట్టం ద్వారా
3) ప్రభుత్వ కార్యనిర్వాహక ఉత్తర్వు ద్వారా
4) భారత రాజ్యాంగం ద్వారా

31. 73, 74వ రాజ్యాంగ సవరణల ఉమ్మడి లక్షణాలు ఏవి?
1) ఎస్సీ, ఎస్టీ, స్త్రీలకు తప్పనిసరి రిజర్వేషన్లు, బీసీలకు ఐచ్ఛిక రిజర్వేషన్లు
2) స్థానిక ఎన్నికల నిర్వహణకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఏర్పాటు. రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల మధ్య ఆదాయ పంపిణీ సూచనకు రాష్ట్ర ఆర్థిక సంఘం ఏర్పాటు
3) జమ్ముకశ్మీర్, నాగాలాండ్, మేఘాలయ, మిజోరాం, మణిపూర్‌లోని కొండ ప్రాంతాలకు, పశ్చిమ బెంగాల్‌లోని డార్జిలింగ్ జిల్లాకు, నిబంధన 244లోని షెడ్యూల్డ్ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాలకు ఈ సవరణలు వర్తించవు
4) పైవన్నీ

32. కిందివాటిలో సరైంది ఏది?
1) పంచాయతీరాజ్ సంస్థలను స్ఫూర్తిమంతంగా, స్వయంపోషకత్వంగా, స్వావలంబనతో రూపొందించాలని సర్కారియా సంఘం పేర్కొంది. దేశానికి అవసరమయ్యే పంచాయతీరాజ్ చట్టాన్ని అమలు చేయాలని ఈ కమిటీ సిఫారసు చేసింది.
2) 1988లో పి.కె.తుంగన్ నాయకత్వంలో రాజీవ్‌గాంధీ ఒక పార్లమెంటరీ ఉప సంఘాన్ని నియమించారు
3) జిల్లా ప్రణాళికల రూపకల్పనలో అనుసరించిన పాలనా రాజకీయ వ్యవస్థ ఏర్పాటును సూచించాలని ఆ ఉప సంఘాన్ని కోరారు
4) పైవన్నీ సరైనవే

33. కిందివాటిలో సరైంది ఏది?
1) మౌర్యుల కాలంలో గ్రామాధికారిని గ్రామణి అని 10 గ్రామాలను పరిపాలించే గ్రామాధికారిని దశగ్రామణి అని పిలిచేవారు
2) చోళుల పరిపాలన కాలంలో స్థానిక పాలన పటిష్టంగా ఉన్నట్లు మొదటి పరాంతకుడు వేసిన ఉత్తర మేరూర్ శాసనం తెలియజేస్తోంది
3) రాయల్ కమిషన్ సిఫారసుల మేరకు 1909 మింటో - మార్లే సంస్కరణల చట్టం ప్రకారం స్థానిక సంస్థలకు ప్రతినిధులను ఎన్నుకునే విధానం వచ్చింది
4) పైవన్నీ సరైనవే

34. అశోక్ మెహతా కమిటీకి సంబంధించి కింది వాటిలో సరైంది?
1) 1977 డిసెంబర్‌లో అప్పటి జనతా ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను సమీక్షించడానికి అశోక్ మెహతా కమిటీని నియమించింది. ఈ కమిటీ 132 సిఫారసులతో 1978 ఆగస్టులో నివేదికను సమర్పించింది.
2) మూడంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ స్థానంలో రెండంచెల పంచాయతీని ఏర్పాటు చేయాలి. జిల్లా స్థాయిలో జిల్లా పరిషత్, 15000-20,000 జనాభా ఉన్న గ్రామాలను మండల పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి
3) రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీరాజ్ వ్యవస్థను రద్దు చేస్తే ఆరు నెలల్లోపు ఎన్నికలు నిర్వహించాలి. అశోక్ మెహతా కమిటీ సూచన మేరకు మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మొదటి రాష్ట్రం కర్ణాటక, రెండో స్థానం ఆంధ్రప్రదేశ్
4) పైవన్నీ సరైనవే

సమాధానాలు

1) 4;	2) 4;	3) 3;	4) 2;
5) 4;	6) 2;	7) 1;	8) 4;
9) 1;	10) 4;	11) 3;	12) 4;
13) 4;	14) 4;	15) 2;	16) 2;
17) 1;	18) 4;	19) 2;	20) 1;
21) 4;	22) 2;	23) 4;	24) 2;
25) 1;	26) 3;	27) 4;	28) 4;
29) 2;	30) 1;	31) 4;	32) 4;
33) 4;	34) 4.		

ప్రవేశాలు

ఎన్‌పీటీఐ - నాగ్‌పూర్‌లో పీజీడీసీ కోర్సు

నేషనల్ పవర్ ప్లాంట్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ - (ఎన్‌పీటీఐ) - నాగ్‌పూర్.. ఏడాది వ్యవధి ఉన్న పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా కోర్సు (థర్మల్ పవర్ ప్లాంట్ ఇంజనీరింగ్) కోర్సులో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

అర్హత: మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ (ఈఈఈ)/పవర్ ఇంజనీరింగ్‌లో బీటెక్/బీఈ లేదా తత్సమానం. ఆయా కోర్సులు ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు కూడా అర్హులే.

దరఖాస్తు విధానం: ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. తర్వాత ఎన్‌పీటీఐ నాగ్‌పూర్ పేరిట నాగ్‌పూర్‌లో చెల్లేలా తీసిన రూ.1500 డీడీతోపాటు దరఖాస్తు ప్రింటవుట్‌ను 'ద ప్రిన్సిపాల్ డైరెక్టర్, నేషనల్ పవర్ ట్రెయినింగ్ ఇన్‌స్టిట్యూట్ (డబ్ల్యూఆర్), సౌత్ అంబజారి రోడ్, గోపాల్ నగర్, నాగ్‌పూర్-440022'కు పంపాలి.

ముఖ్య తేదీలు

ఆన్‌లైన్ దరఖాస్తు, ఫీజు చెల్లింపు: మే 11, 2018 నుంచి జూన్ 10, 2018 వరకు
ప్రవేశపరీక్ష: జులై 3, 2018
వెబ్‌సైట్: w

ఉక్కు షేర్ల అమ్మకాన్ని త్రిప్పి కొడతాం : ఏ.ఐ.టి.యు.సి



ఉక్కునగరం, మనం న్యూస్ : దినపత్రికలు, ఇతర ప్రసార మాధ్యమాలద్వారా కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు కర్మాగారం షేర్లను 10 శాతం అమ్ముతుందని చెప్పడాన్ని విశాఖ స్టీల్ వర్కర్స్ యూనియన్(ఏ.ఐ.టి.యు.సి) తీవ్రంగా ఖండించింది. ఎల్.ఎం.ఎం పార్క్ లో గురువారం ఏ.ఐ.టి.యు.సి జనరల్ కౌన్సిల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన యూనియన్ ప్రధాన కార్యదర్శి డి.ఆదినారాయణ మాట్లాడుతూ ఎంతో అభివృద్ధి దిశగా ఉత్పత్తి, ఉత్పాదకాలలో అగ్రగామిగా ఉంటూ లాభాల దిశగా పయనిస్తున్న విశాఖ ఉక్కు కర్మాగారంలో పెట్టుబడుల ఉపసంహరణ చాల దారుణం అన్నారు. ఎన్నో ఉద్యమాలు, పోరాట ఫలితంగా ఏర్పాటైన విశాఖ ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరించడం శోచనీయమన్నారు. ఉక్కు వాటాల విక్రయం ఆంధ్ర ప్రదేశ్ ప్రజల మనోభావాలపై అధిక ప్రభావం చూపే పరిస్థితి ఎదురౌతుందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం విశాఖ ఉక్కు లోని 10 శాతం వాటాలను విక్రయించే ప్రయత్నాలను ఉద్యమాల ద్వారా అడ్డుకుంటామన్నారు. ఈ నెల 6 న ఏ.ఐ.టి.యు.సి ఆధ్వర్యంలో "కేంద్ర ప్రభుత్వ విధానాలు – ప్రభుత్వ రంగ పరిశ్రమల భవిష్యత్" అనే అంశం పై సదస్సు జరగనుందని, ఈ సదస్సులో ఏ.ఐ.టి.యు.సి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్ జీత్ కౌర్ ప్రసంగిస్తారని , ఈ సదస్సుకు ఉక్కు ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆదినారాయణ పిలుపునిచ్చారు. యూనియన్ అధ్యక్షులు జి.బోసుబాబు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో నాయకులు జి.సోమన్న, జె.రామకష్ణ ఏ.మసేన్ రావు, కె.ఎస్.ఎన్.రావు, నరేష్ కుమార్, మిశ్రా, బి.అప్పారావు, త్రినాధ్, జయ, నర్సింగ్ రావు, కె.రాజబాబు, దేముడుపాల్గొన్నారు.

బాధితులకు అండగా వుంటాం

రాష్ట్రఎస్సీ,ఎస్టీ కమీషన్‌చైర్మన్ కారెంశివాజీ

విశాఖపట్నం,మనంన్యూస్ : దళిత,గిరిజనలకు ఎక్కడా అన్యాయంజరిగినా తాము అండంగా వుంటామని రాష్ట్రఎస్సీ,ఎస్టీ కమీషన్ ఛైర్మన్ కారెంశివాజీ అన్నారు. గురువారం ఆయన ప్రభుత్వ అతిథి గృహంలో పలువురు బాధితులనుండి వినతిపత్రాల్ని స్వీకరించారు. జెర్రిపోతులపాలెం సంఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టేందుకు నగరానికి వచ్చానన్నారు. ఇప్పటికే బాధితురాలు దుర్గకు న్యాయంచేసామని ఇంకా ఏమైనా సమస్యలు వుంటే పూర్తిస్థాయిలో న్యాయంచేస్తామన్నారు. దువ్వాడలోని వివిఎస్ఇజెడ్‌లో గిరిజనబాలికపై అత్యాచారం దారుణమన్నారు. నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. విశాఖ జిల్లాలో మహిళలపై లైంగికదాడులు ఇటీవలకాలంలో ఎక్కువగా పెరిగాయన్నారు. పోలీసు,రెవిన్యూశాఖల వైఫల్యాల వలనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయన్నారు. ఎస్సీ,ఎస్టీకేసుల్లోఫిర్యాదులు స్వీకరించడానికి కొన్ని చోట్ల పోలీసులు నిరాకరిస్తున్నారనే ఆరోపణలు వస్తోన్నాయన్నారు. దువ్వాడలో గిరిజన యువతిపై దాడికిపాల్పడ్డవారందరిపైచర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం వివిధ దళిత,ప్రజాసంఘాలు అందజేసిన వినతిపత్రాల్ని స్వీకరించారు.

ఫిర్యాదు ఇచ్చారో.. సమాచారం వెల్లినట్టే

సీఐలను సేవ్ చేస్తున్న సీపీ సీసీసెల్ సిబ్బంది

ముందుగా పోలీస్ అధికారులకు సమాచారనందిస్తున్న తీరు

ఫిర్యాదిదారులకు చుక్కలు చూపిస్తున్న వైనం

దీంతో వెనక్కి వెళ్తున్న బాధితులు

కేంద్రియ ఫిర్యాదుల విభాగంపై విమర్శలు

విశాఖపట్నం క్రైం, మనం న్యూస్: నగరంలో పోలీస్‌స్టేషన్‌ల చుట్టూ తిరుగుతున్నా బాధితుల సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతోంది. ఈ క్రమంలో రకరకాల బాధలతో పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయిస్తున్న బాధితులకు స్టేషన్ స్థాయి అధికారులు చుక్కలు చూపిస్తున్నారు. అయితే బాధితులు న్యాయం కోసం పోలీస్‌వున్నతాధికారులకు నెలవైన పోలీస్‌కమిషనరేట్ కార్యాలయానికి క్యూ కడుతున్నారు. సీపీని, డీసీపీని కలవాలంటే ముందుగా అక్కడ (సీసీసీ) కేంద్రియ ఫిర్యాదుల విభాగంలో సంప్రదించాలి. ఇక్కడే మెలిక ప్రారంభమవుతుంది. బాధితులు ఫిర్యాదు చేయడానికి వెళితే వాళ్లు వెళ్లిన పదినిమిషాలపై బాధితులు ఎవరిమీదనైతే ఫిర్యాదు చేయడానికి అక్కడికి వచ్చారో ఆ సీఐ అక్కడికి చేరుకొని వారిని బుజ్జగించి అక్కడి నుండి తీసుకెళ్లిపోతారు. దీనికి కారణం ముందుగానే కేంద్రియ ఫిర్యాదుల విభాగంలో పనిచేస్తున్న సిబ్బంది సదరు సీఐలకు సమాచారం అందిస్తుంటారని బాధితులు ఆరోపిస్తున్నారు. కొన్ని రోజుల క్రితం ఇదే విధంగా రెండవ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆశ్రయించిన బాధితులకు న్యాయం జరగకపోగా, సదరు స్టేషన్ స్థాయి అధికారి వారి కేసును నీరుగార్చేస్తున్నారని గమనించిన బాధితులు కేంద్రియ ఫిర్యాదుల విభాగానికి వెళ్లారు. అంతే పది నిమిషాలలో సదరు సీఐ జీపుతో వచ్చి "మీకు న్యాయం చేస్తాను కదా ఇక్కడికి ఎందుకు వచ్చారు రండి అంటూ ఫిర్యాదు లేకుండా తీసుకెళ్లిపోయారంట" పోనీ వారికి ఆ తరువాత న్యాయం జరిగిందా అంటే అదీ లేదని, బాధితులు పోలీసుల తీరుపై విమర్శలు వినిపిస్తున్నారు. ఇలా ఎంతో మంది సీఐలకు కేంద్రియ ఫిర్యాదుల విభాగంలో సిబ్బంది కోవర్టులుగా పనిచేస్తున్నారనే విమర్శలు అక్కడికి వచ్చే బాధితుల నుండి వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో బాధితులకు పరోక్షంగా అన్యాయం చేస్తున్న సీసీసీ సిబ్బంది సీఐలను సేవ్ చేస్తున్నారు. మరి సదరు సీఐలు ఆ సిబ్బందికి ఎంత మొత్తంలో నెలవారి సమర్పించుకుంటున్నారో వారికే తెలియాలని కమిషనరేట్ నుండి బయటకు వస్తూ బాధితులు ఆరోపిస్తున్నారు. గతంలో పెందుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటువంటి కేసే కమిషనరేట్‌లో నమోదయితే అప్పటి సీసీసీలో పనిచేస్తున్న ఒక మహిళా కానిస్టేబుల్‌ను బదిలీచేస్తూ అప్పటి సీపీ అమిత్‌గార్గ్ చర్యలు తీసుకున్నారు. ఆ తరువాత సదరు సిబ్బంది సీఐల నుండి మాముళ్లు తీసుకున్నారనే విమర్శలు వినిపించాయి. ఈ క్రమంలో మళ్లీ ఇటువంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో బాధితులు పోలీస్‌స్టేషన్ల చుట్టూనే కాకుండా కమిషనరేట్ కార్యాలయం చుట్టూ కూడా తిరుగుతున్నారు. నీతి నిజాయితీగా విధులు నిర్వహిస్తున్న సీపీ కార్యాలయంలో ఇటువంటి క్రమాలకు తెరలేపుతున్నా వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని పలువురు బాధితులు కోరుతున్నారు.

స్వామివారిని దర్శించుకున్న అక్షరధామ్ పురోహితులు

సింహాచలం మనం: శ్రీవరహలక్ష్మీనృసింహస్వామివారిని గుజరాత్ స్వామినారాయణ దేవాలయం అక్షరదాంఆమా పురోహితులు దర్శించుకున్నారు. అక్షరదామ పురోహిత సంఘంవారు బుధవారం రాత్రి అప్పన్న కొండకు చేరుకుని స్వామివారి దేవాలయం అంతా పరిశీలించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కప్పస్తంభాన్ని ఆలింగనం చేసుకున్నారు. అనంతరం దేవస్థానం అధికారులు స్వామివారి ప్రసాదం అందజేసారు.

తడిపొడి చెత్తను ఇంటివద్దనే వేరుచేయండి

కమిషనర్ హరినారాయణన్

విశాఖపట్నం, మనం న్యూస్: ప్రజలు తడిపొడి చెత్తను ఇంటివద్దనే వేరుచేసి పారిశుధ్య కార్మికులకు అందజేసేలా ప్రజలను చైతన్యవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. గురు వారం క్షేత్ర పర్యటనలో భాగంగా నగరంలోని పలు ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా డస్ట్ బిన్లను పరిశీలించి నగరంలో అవసరమైన ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలు స్వచ్ఛ విశాఖ, స్వచ్ఛ సర్వేక్షణ్ నిబంధనలు ప్రకారం చెత్తను, చిత్తు కాగితాలను డస్ట్‌బిన్లలో వేయాలని పేర్కొన్నారు. రహదారులను స్వచ్ఛంగా ఉండేలా చూడాలని కోరారు. త్వరలో నగరంలో స్వచ్ఛ సర్వేక్షణ్ బృందాలు సర్వేకు వస్తున్నందున అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ఇప్పటికే మూడవ ర్యాంక్ సాధించిన విశాఖ మెరుగైన ప్రథమ, ద్వితీయ ర్యాంకులు సాధించడం ద్వారా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించాలని పిలుపునిచ్చారు.

